PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 199 | విజయవాడ, శనివారం 24 ఫిబ్రవరి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 24 February 2024 | Rs

సిటీ

పెట్రేగుతున్న మతతత్వ శక్తులు

- తమిళనాడు, కేరళ మినహా అన్ని రాష్ట్రాల్లో హింస
- రైతులు రోడ్డెక్కితే కాల్పులా? మోడీ సిగ్గుపడాలి
- ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశంలో నేతలు

3

వెబ్‌సైట్‌లో ఇంటర్ హాల్ టికెట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు బోర్డు కార్యదర్శి సౌరబ్ గౌర్ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బోర్డు వెబ్‌సైట్ bieap.apcfss.in ద్వారా అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు పాత హాల్ టికెట్ నెంబర్ గానీ, పుట్టిన రోజు వివరాలతో గానీ డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

హాల్ టికెట్లపై ప్రిన్సిపల్ సంతకం ఉండాల్సిన అవసరం లేదని వెల్లడించారు. మార్చి ఒకటి నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 1,559 పరీక్షా కేంద్రాలను బోర్డు ఏర్పాటు చేసింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 10,52,221 మంది హాజరుకానున్నారు.

ఇంటి పట్టా పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్

అంతరాలు చెరిపేశాం

- పెద్దలకో న్యాయం... పేదలకో న్యాయం ఉండకూడదని పెనుమార్పులు
- ఒంగోలులో ఇళ్ల స్థలాల భూ హక్కు పత్రాల పంపిణీ సభలో సిఎం జగన్

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం మొదలు విద్య, వైద్యం అనేక విషయాల్లో పేదలకో న్యాయం.. పెద్దలకో న్యాయం ఉండకూడదనే ఉద్దేశంతో పాలనాపరంగా విప్లవాత్మక చర్యలు చేపట్టి అంతరాలను చెరిపేశామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే చంద్రబాబు కోర్టుల ద్వారా అడ్డుకొనేందుకు ప్రయత్నిస్తున్నారని, వంద మంది సినిమా విలన్ల కంటే చంద్రబాబు దుర్మార్గుడని దుయ్యబట్టారు. ప్రకాశం జిల్లా ఒంగోలు శివారులోని అగ్రహారంలో శుక్రవారం జరిగిన ఇళ్ల స్థలాల భూ హక్కు పత్రాల పంపిణీ సభలో జగన్ మాట్లాడారు. పేదలందరికీ మంచి చేయాలనే తలంపుతో రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు, ప్లాట్లు, ఇళ్ల రూపేణా అందజేశామన్నారు. పదేళ్ల తర్వాత దీనిపై సర్వాధికారాలు వస్తాయని తెలిపారు. రాష్ట్రంలో 15 వేల లేఅవుట్లలో రూ.32 వేల కోట్ల ఖర్చుతో 22 లక్షల ఇళ్లు ఇచ్చామన్నారు. వాటిల్లో 8.90 లక్షల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. 2020 మిగతా 7లో

కారు ప్రమాదంలో ఎమ్మెల్యే దుర్మరణం

- లాస్య నందితకు నివాళు లర్పించిన తెలంగాణ సిఎం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత (37) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె అవివాహితురాలు. పోలీసుల కథనం ప్రకారం... పటాన్‌చెరు ఒఆర్‌ఆర్‌పై నందిత ప్రయాణిస్తున్న కారు శుక్రవారం తెల్లవారుజామున ప్రమాదానికి గురైంది. కారు అదుపు తప్పి రెయిలింగ్‌ను ఢీకొనడంతో. ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. తీవ్రంగా గాయపడిన ఆమె పిఎ ఆకాశ్, కారు డ్రైవర్ మియాపూర్‌లోని శ్రీకర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని మిగతా 2లో

అన్నీ నోటి మాటలే!

రాతపూర్వకంగా హామీ ఇవ్వబోమన్న ప్రభుత్వం

- ఉద్యోగ సంఘాలపై ఆగ్రహం
- బకాయిల చెల్లింపు ఇప్పుడే కాదు
- ఐఆర్ కాదు.. జులైలో పిఆర్‌సి ఇస్తామన్న సర్కారు
- 27న చలో విజయవాడ యథాతథం : జెఎసి

ఉద్యోగ సంఘాల నేతలతో చర్చిస్తున్న మంత్రి బొత్స, సలహాదారు సజ్జల, తదితరులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో రాష్ట్రప్రభుత్వ వైఖరి ఏమాత్రం మారలేదు. ఒక్క సమస్యను కూడా తక్షణమే పరిష్కరించడానికి సిద్ధపడకపోగా, నోటి మాటలతో సరిపెట్టడానికి చూసింది. ఆ హామీలనైనా రాతపూర్వకంగా ఇవ్వండన్న ఉద్యోగ సంఘాల విజ్ఞప్తిని శుక్రవారం జరిగిన చర్చల్లో పాల్గొన్న ప్రభుత్వ ప్రతినిధులు తిరస్కరించారు. పైగా తాము హామీ ఇస్తూ ఉంటే రాతపూర్వకంగా ఎలా అడుగుతారని ఉద్యోగ సంఘాల నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ సమస్య గురించి ప్రస్తావించినా ఎన్నికల తరువాత అధికారంలోకి తిరిగి వస్తాం, అప్పుడు పరిష్కరిస్తాం అన్న ధోరణినే ప్రభుత్వ ప్రతినిధులు అనుసరించారు. ఎన్నికలలోగా మధ్యంతర భృతి ఇవ్వాలన్న డిమాండ్‌ను తోసిపుచ్చారు. 'మధ్యంతర భృతి ఇవ్వడం మా విధానం కాదు. ఒకేసారి పిఆర్‌సి ఇస్తాం. అదికూడా ఎన్నికలైన తరువాత మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది. ఆ వెంటనే జులైలో పిఆర్‌సి ఇస్తాం' అని చెప్పారు. 'ఎన్నికల తరువాత కదా. ఈలోగా మధ్యంతర భృతి ఇవ్వండి' అన్న ఉద్యోగుల విజ్ఞప్తిపై 'ఒకేసారి పిఆర్‌సి ఇస్తామంటుంటే ఐఆర్ అడుగుతారేంటి?' అని ప్రభుత్వ ప్రతినిధులు స్పందించారు. డిఎతో పాటు ఇతర బకాయిల చెల్లింపు కూడా ఇప్పుడే కాదని తేల్చి చెప్పేశారు. తమ ఆందోళనలు కొనసాగుతాయని, 27వ తేది చలో విజయవాడ యథాతథంగా జరుగుతుందని ఉద్యోగ సంఘాల నేతలు సమావేశానంతరం ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ ఉద్యోగ సంఘాల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వం తరుపున మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎన్.చంద్రశేఖరరెడ్డి, సర్వీసెస్ కార్యదర్శి పోలా భాస్కర్, ఆర్థికశాఖ అధికారి ఆదినారాయణ హాజరయ్యారు. ఉద్యోగ సంఘాల నుండి బండి శ్రీనివాసరావు, వెంకట్రామిరెడ్డి, బొప్పరాజు వెంకటేశ్వరర్లు, సూర్యనారాయణ, యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు, కెఎస్‌ఎస్ ప్రసాద్, ఎస్‌టియు నాయకులు సాయిశ్రీనివాస్, ఎపిటిఎఫ్ నాయకులు హృదయరాజు, పలు సంఘాల నాయకులు బాలాజీ, శ్రీనివాస్ హాజరయ్యారు. చర్చల సందర్భంగా డిఎపిసి 2003లో ఎంపికై 2004లో అపాయింట్‌మెంట్ పొందిన వారికి ఓపిఎస్ వర్తింపు, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటమ్ పెన్షన్ రిస్టోర్, పిఆర్‌సి అరియర్స్ బకాయిల చెల్లింపు తదితర అంశాలను సంఘాలు ప్రభుత్వం ముందుంచాయి.

జులై నాటికి పిఆర్‌సి : మంత్రి బొత్స

ప్రస్తుతం ఐఆర్ ఇవ్వలేమని, జులై నాటికి నేరుగా పిఆర్‌సి అమలు చేస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ చర్చల్లో పాల్గొన్న ఇతర ప్రభుత్వ ప్రతినిధులు ఉద్యోగ సంఘాల నేతలకు తెలిపారు. 2003 డిఎస్‌సి వారికి పాత పెన్షన్ ప్రకారం చెల్లించడానికి సానుకూలమని చెబుతూనే దానిపై చర్చించుకుని నిర్ణయం చెబుతామని అన్నారు. మెడికల్ క్లెయిములు రూ.80 కోట్లు చెల్లించామని, టిఏ బకాయిలు, సిపిఎస్ బకాయిలు కూడా చెల్లించినట్లు తెలిపారు. అడిషనల్ క్వాంటమ్ పెన్షన్ 70, 75 సంవత్సరాలకు ప్రస్తుతం చెల్లిస్తున్న 7, 12 శాతానికి బదులు 10, 15 శాతంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బకాయిలపై సిఎస్‌తో చర్చిస్తామని, కారుణ్య నియామకాల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను దశలవారీగా రెగ్యులర్ చేస్తామన్నారు. బకాయిలకు సంబంధించి మార్చిలో రూ.5,500 కోట్లు, ఏప్రిల్ మే నెలల్లో రూ.6,000 కోట్లు ఇస్తామని తెలిపారు. అయితే, వీటిలో ఏ ఒక్క హామీని రాతపూర్వకంగా ఇవ్వడానికి ప్రభుత్వ మిగతా 7లో

బిజెపిని, దాని మద్దతుదారులను ఓడించేందుకు

ఉమ్మడి పోరాటం

- ఎన్నికల్లో పరస్పర పోటీ నివారణ
- కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నిర్ణయం

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల, చిత్రంలో వి శ్రీనివాసరావు, రామకృష్ణ, గఫూర్ తదితరులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బిజెపిని, దాని మద్దతుదారులను ఓడించేందుకు ఉమ్మడి పోరాటం చేయాలని కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నిర్ణయించాయి. ఎపిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిల ఆహ్వానం మేరకు సిపిఎం, సిపిఐ నాయకులు శుక్రవారం ఆంధ్రరత్న భవన్లో ఆమెతో సమావేశమైనారు. తొలుత సిపిఎం నాయకులతో చర్చించిన షర్మిల, అనంతరం సిపిఐ నాయకులతో భేటీ అయ్యారు. ఆ తరువాత మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆ పార్టీల నేతలు రాబోయే ఎన్నికల్లో పరస్పరం పోటీ నివారించుకోడానికి, సీట్ల సర్దుబాటుపైనా త్వరలో తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ చర్చల్లో కాంగ్రెస్ తరుపున షర్మిల, సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు, జెడి శీలం, సిపిఎం తరుపున రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు ఉన్నారు. సిపిఐ తరుపున చర్చించిన వారిలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ, జెల్లి విల్సన్ ఉన్నారు. అనంతరం మూడు పార్టీల నాయకులు విలేకరులతో మాట్లాడారు.

వామపక్షాలతో కలిసి పోరాడతాం : షర్మిల

ప్రత్యేకహోదాతో పాటు విభజన హామీల సాధన, ఇతర రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం వామపక్షాలతో కలిసి పోరాడతామని ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తుందని చెప్పారు. రాష్ట్రం పదేళ్లలో ఎటువంటి అభివృద్ధి చెందలేదని, పరిశ్రమలు లేవని, ఉపాధి లేదని, దీనికి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న పార్టీలే కారణమని తెలిపారు. చంద్రబాబుగానీ, జగన్‌గానీ ప్రత్యేక హోదాపై మాట్లాడటం లేదని విమర్శించారు. బిజెపి ఇచ్చిన ఏ ఒక్కహామీని నెరవేర్చలేవని, పాలకులూ అడగడం లేదని పేర్కొన్నారు. అధికారం ఇస్తే బిజెపి మెడలు వంచుతానన్న జగన్ ఈ ఐదేళ్లలో ఒక్కపోరాటం కూడా బిజెపికి వ్యతిరేకంగా చేయలేదని తెలిపారు. వైసిపి, టిడిపి రెండూ బిజెపికి బానిసలేనని తెలిపారు. అనంతపురంలో 26న, తరువాత విశాఖపట్నంలో భారీ బహిరంగసభలు మిగతా 7లో

రిటైర్డ్ ఐఎఎస్ జన్నత్ హుస్సేన్ కన్నుమూత

- నేడు హైదరాబాద్‌లో అంత్యక్రియలు

ప్రజాశక్తి- సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా)

రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జన్నత్ హుస్సేన్ (73) శుక్రవారం తిరుపతి జిల్లా సూళ్లూరు పేటలో కన్ను మూశారు. కొంత కాలంగా ఆయన అల్జీమర్ వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు. హుస్సేన్‌కు భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. రిటైర్ అయ్యాక సూళ్లూరుపేటలో తన రెండో కొడుకు వద్ద ఉంటున్నారు. హుస్సేన్ అంత్యక్రియలు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని పంజాగుట్టలో శనివారం నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. 1977 ఐఎఎస్ క్యాడర్‌కు చెందిన ఆయన అనేక హోదాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విధులు నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చీఫ్ సెక్రటరీగా పనిచేశారు. 2010 డిసెంబర్ 31న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో రిటైర్ అయ్యారు. రోశయ్య హయాంలో సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2014 వరకూ ఆ పదవిలో ఉన్నారు.

భారత ప్రభుత్వం
రసాయనాలు & ఎరువుల మంత్రిత్వ శాఖ
ఫార్మాస్యూటికల్స్ విభాగం
प्रधानमंत्री भारतीय जन औषधि परियोजना

జన్ ఔషధి కేంద్రాల ద్వారా నాణ్యమైన మందులను సరసమైన ధరలకు మరియు 75% వరకు తగ్గింపుతో అందిస్తాయి

మోడీ ప్రభుత్వం యొక్క హామీ

"తక్కువ ధరలకు నాణ్యమైన ఔషధాల లభ్యతను నిర్ధారించడానికి, దేశవ్యాప్తంగా వేలాది జన్ ఔషధి కేంద్రాలు ప్రారంభించబడ్డాయి. ఇవి పేదలకే కాకుండా మధ్యతరగతి వర్గాలకు కూడా ఎంతో మేలు చేశాయి."
-నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

ఇప్పుడు
జన్ ఔషధి కేంద్రాలు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి

ప్రధాన మంత్రి భారతీయ జన్ ఔషధి పరియోజన కింద జన్ ఔషధి కేంద్రాల సంఖ్యను 25,000 కు పెంచే ప్రాజెక్టులను గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి జిల్లాలో జన్ ఔషధి కేంద్రాన్ని తెరవడానికి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి.

దరఖాస్తుదారులు గమనించండి
- కనీసం 120 చదరపు అడుగుల దుకాణం అవసరం
- 1 కి.మీ దూరం నిర్వహించడానికి రెండు జన్ ఔషధి కేంద్రాలు. (గతంలో ఇది 1.5 కి.మీ.)
- ఎవరైనా వ్యక్తి, సంస్థ, ఎన్‌జిఓ, మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రి, పిఏసిలు/సహకార సంస్థలు దరఖాస్తు చేసుకోవచ్చు
- జన్ ఔషధి కేంద్రాన్ని నిర్వహించడానికి ఫార్మసిస్ట్ (బి.ఫార్మా/డి. ఫార్మా) లభ్యత తప్పనిసరి.

పరియోజన యొక్క ముఖ్య లక్షణాలు
- జన్ ఔషధి కేంద్రాన్ని ప్రారంభించినందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం
- మహిళా పారిశ్రామికవేత్తలు, వికలాంగులు, ఎస్సీ/ఎస్టీ, మాజీ సైనికులు, ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ కొండ ప్రాంతాలు, ద్వీప సమూహాలు మరియు 112 ఆకాంక్షాత్మక జిల్లాలోని అర్హులకు రూ.2 లక్షల అదనపు ఆర్థిక సహాయం.
- అన్ని ఔషధాలపై గరిష్ఠంగా 20% మార్జిన్

మరింత సమాచారం కోసం/ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికి వెబ్‌సైట్: www.janaushadhi.gov.in ను సందర్శించండి లేదా టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1800 180 8080కి కాల్ చేయండి లేదా స్కాన్ చేయండి

అటు ఇడి దాడులు... ఇటు బిజెపికి డబ్బు మూటలు

- న్యూస్ పోర్టల్ల పరిశోధనలో వెల్లడి

రైతులపై మోడీ కర్కశత్వం

- యువరైతు మృతికి బాధ్యత వహించాలి
- రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

'డిజిటల్ అరెస్ట్'

- ఇదో కొత్త తరహా మోసం

నేడు టిడిపి-జనసేన తొలి జాబితా?

- ప్రకటించనున్న ఇరు పార్టీల అధినేతలు!

లోపలి పేజీలో..

అరుణాంజలి

కామ్రేడ్ సింహాద్రి శివారెడ్డి గారు
సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు

నిష్కల్మషమైన ప్రేమ ఆప్యాయతలు కుటుంబ సభ్యులకు పంచిన మీరు,
నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తుదివరకు ప్రజా ఉద్యమంలో భాగమైన మీరు
చూపిన బాటలో ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలుపుతూ... అరుణాంజలిలు అర్పిస్తూ...

మీ... కుటుంబ సభ్యులు

జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, నిష్కళంక ప్రజా సేవకులు, అమరజీవి కామ్రేడ్ సింహాద్రి శివారెడ్డి గారి 7వ వర్ధంతి సభ ది. 24-02-2024 శనివారం సాయంత్రం 4 గం.లకు మంగళగిరి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరుగును.

కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - వేమూరు (బాపట్ల)

శివ దుర్గాప్రసాద్(ఫైల్)

అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన బాపట్ల జిల్లా వేమూరు మండలం చావలి గ్రామంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు.. చావలి గ్రామానికి చెందిన కౌలు రైతు గోపాలం శివ దుర్గాప్రసాద్ (36) నాలుగు ఎకరాలు కౌలు తీసుకొని వరి పంట సాగు చేశారు. ఈ ఏడాది పంట కోసిన అనంతరం భారీ వర్షాలు కురవడంతో పంట మొత్తం పూర్తిగా నీటిలో మునిగిపోయింది. ప్రతి ఏటా సాగులో ఎదురయ్యే నష్టాలతో పాటు ఈ ఏడాది కూడా పంటలు దక్కకపోవడంతో అప్పులు అధికమయ్యాయి. సుమారు రూ.ఎనిమిది లక్షల అప్పుకు వడ్డీ భారం అధికమైంది. అప్పులు తీరేదారి లేక ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

13 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి 26న శంకుస్థాపన

- డిఆర్‌ఎం ఎం.రామకృష్ణ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గుంటూరు డివిజన్ పరిధిలో 13 రైల్వేస్టేషన్‌ల అభివృద్ధికి శంకుస్థాపన, మరో పది ఆర్‌యుబిల ప్రారంభోత్సవం ఈ నెల 26న నిర్వహిస్తున్నట్టు డిఆర్‌ఎం ఎం.రామకృష్ణ తెలిపారు. గుంటూరులోని తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.221.42 కోట్లతో గుంటూరు, మంగళగిరి, నంద్యాల, గిద్దలూరు, కంభం, మార్కాపురం, నర్సరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి, నడికుడి, మాచర్ల, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లను ఆధునీకరిస్తున్నట్టు తెలిపారు. ఆయా స్టేషన్లలో వాణిజ్య సముదాయాలు కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ప్రయాణికులకు మౌలిక సదుపాయాలతోపాటు వాణిజ్య స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రకాశం జిల్లా కురిచేడు, పల్నాడు జిల్లా వినుకొండ, దాచేపల్లి, మనుమాక, గుంటూరు జిల్లా వేములూరిపాడు, కొప్పరావూరు, కంతేరు, తెలంగాణలోని నార్కెట్‌పల్లి, భదరం, కీసరాజుపల్లి రైల్వే గేట్ల స్థానంలో నిర్మించిన ఆర్‌యుబిలను జాతికి అంకిత చేయనున్నట్టు చెప్పారు. ఇందుకోసం రూ.36.28 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో గుంటూరులోని పలు ప్రాంతాల్లో రైల్వే గేట్ల స్థానంలో ఆర్‌ఒబిలు, ఆర్‌యుబిలు నిర్మించాలని ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. ఎడిఆర్‌ఎంలు ఆర్.శ్రీనివాస్, కె.సైమన్, సీనియర్ డిసిఎం ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూములపై దళితులకు హక్కులు

- కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కర్నూలు నగర పరిసరాల్లోని మునగాలపాడు గ్రామంలో దాదాపు వందేళ్లుగా దళితులు సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ ఎం విక్టర్ ప్రసాద్‌కు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, ఉపాధ్యక్షులు ఎమ్‌డి ఆనంద్‌బాబు వినతిపత్రం అందజేశారు. మునగాలపాడు గ్రామంలో 46 సి, 50, 71, 836, 433 సర్వే నెంబర్ల పరిధిలోని భూములు 60 పేద దళిత కుటుంబాలకు జీవనాధారంగా వున్నాయని తెలిపారు. సాగులో వున్న రైతులకు ఎలాంటి నోటీసులివ్వకుండా ప్రత్యామ్నాయం చూపకుండా భూమిని తీసుకోవాలనుకోవడం తగదన్నారు. డి-పట్టా, పాసుబుక్ వున్న దళితుల భూములను ఆన్‌లైన్ చేసి హక్కులు కల్పించాలని కోరారు.

చిరుధాన్యాల పట్ల అవగాహన

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజలకు చిరుధాన్యాల పట్ల అవగాహన కల్పించి, వాటి వినియోగాన్ని పెంచాలని వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో శుక్రవారం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023ను పురస్కరించుకుని చిరుధాన్యాలతో ప్రజలకు కలిగే ప్రయోజనాల పట్ల ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రచురించిన పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పుస్తకంలో 100 రకాల చిరుధాన్యాల వంటలు, వాటి పోషక విలువల వివరాలు వున్నాయని తెలిపారు. సరళ భాషలో అందరికీ అర్థమయ్యేలా తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ప్రచురించిన ఈ పుస్తకాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనరు సి హరికిరణ్, ఆచార్య ఎన్‌జి రంగా వైస్ ఛాన్సలర్ శారద జయలక్ష్మి, గుంటూరు వ్యవసాయ డిప్యూటీ డైరెక్టరు సిహెచ్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు అత్యవసరమైతేనే సెలవులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని పేదలకు నవరత్నాల ద్వారా అనేక సంక్షేమ పథకాలు ఫిబ్రవరి, మార్చి నెలలో అమలు చేయాల్సి ఉన్న నేపథ్యంలో ఉద్యోగుల సెలవుల మంజూరు విషయంలో వాస్తవికతను దృష్టిలో పెట్టుకుని అత్యవసరమైతేనే సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సంక్షేమ కార్యక్రమాల అమలు గరిష్ట దశలో ఉండటంతో పాటు ఎన్‌పిఐ కింద ఇంటి స్థలాల కోసం రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్‌ల పంపిణీ, రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన, ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల, వైఎస్‌ఆర్ చేయూత ప్రారంభం, ఇబిసి నేస్తం, వీటితోపాటు ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు రెవెన్యూ ఆదాయశాఖలు తమ లక్ష్యాలను సాధించాల్సి ఉందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పథకాల అమలు నేపథ్యంలో ఉద్యోగుల హాజరు తప్పనిసరని ప్రభుత్వం పేర్కొంది.

కిక్కిరిసిన మేడారం

వనదేవతలను దర్శించుకున్న తెలంగాణ సిఎం రేవంత్, గవర్నర్ తమిళిసై

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వనదేవతలు సమ్మక్క-సారలమ్మ గద్దెలపైకి చేరడంతో మేడారం జనసంద్రమైంది. మొక్కులు చెల్లించుకునేందుకు యాత్రికులు లక్షలాదిగా తరలిరావడంతో మేడారం కిటకిటలాడుతోంది. శుక్రవారం మేడారం - తాడ్వాయి మధ్య సుమారు 15 కిలోమీటర్ల మేర, పస్రా- గోవిందరావుపేట వరకు ఐదు కి.మీ మేర ట్రాఫిక్ జామ్ అయింది. ఇరువైపుల వాహనాలు ముందుకు కదలకపోవడంతో యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు, యాత్రికుల రద్దీని నియంత్రించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సిద్ధం చేశారు. మేడారం బస్‌స్టేషన్ వద్ద శుక్రవారం తొక్కిసలాట జరగడంతో పలువురు యాత్రికులకు గాయాలయ్యాయి. జాతరలో ఇద్దరు గుండెపోటుతో మృతి చెందారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన లక్ష్మి (68), విజయవాడకు చెందిన సాంబయ్య (40)గా పోలీసులు గుర్తించారు.

సమ్మక్క, సారలమ్మలను సిఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళిసై, మంత్రులు పొంగులేటి, సీతక్క, కొండా సురేఖ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో మేడారం చేరుకున్న సిఎంకు మంత్రి సీతక్క, అధికారులు స్వాగతం పలికారు. మేడారం అభివృద్ధికి కేంద్రం సహకరించాలని సిఎం రేవంత్ అన్నారు. వనదేవతలు తిరిగి శనివారం వనప్రవేశం చేయనున్నాయి.

'సెకీ' విద్యుత్‌పై విచారణ అవసరం లేదు

- విద్యుత్ నియంత్రణ మండలి

అమరావతి బ్యూరో: సోలార్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) నుంచి రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు తీసుకోనున్న 7 వేల మెగావాట్ల ఒప్పందంపై బహిరంగ విచారణ జరపాల్సిన నిబంధన లేదని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) వెల్లడించింది. టారిఫ్ ప్రతిపాదనలపై వచ్చిన అభ్యంతరాలపైనే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని కమిషన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. 2021లో సెకీతో ఒప్పందం కుదుర్చుకునే ముందు పంపిణీ సంస్థలు తమ అనుమతి కోరగా షరతులతో కూడిన ఆమోదం తెలిపామని వెల్లడించింది. ఈ ఆమోదం విద్యుత్ కొనుగోలుకు మాత్రమే పరిమితమని పేర్కొంది. విద్యుత్ టారిఫ్‌ను నియంత్రణ మండలి నిర్ధారిస్తుందని తెలిపింది.

ముగిసిన హార్బర్ ఫేజ్ మిలాన్ విన్యాసం

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖపట్నంలో ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమైన మిలాన్ 2024 సి ఫేజ్ విన్యాసం శుక్రవారం ముగిసింది. ఈ వ్యాయామంలో భాగంగా భాగస్వామ్య దేశాల ప్రతినిధులతో భద్రత, ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించి ఇంటర్నేషనల్ మారిటైం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో యూనివర్సిటీ ఆఫ్ కోపెన్‌హాగన్ చెందిన ప్రతినిధి డాక్టర్ క్రిస్టియన్ బ్యూగర్, డిప్యూటీ కమాండర్ యునైటెడ్ స్టేట్స్ పసిఫిక్ ఫ్లీట్ -వైస్ అడ్మిరల్ బ్లేక్ కన్వర్స్, కమాండర్ ఇన్ చీఫ్ ఆఫ్ జపాన్ మారిటైమ్ సెల్ఫ్-డిఫెన్స్ ఫ్లీట్ నుంచి వైస్ అడ్మిరల్ సైటో అకిరా, ఫ్రెంచ్ దళాల జాయింట్ కమాండర్ వైస్ అడ్మిరల్ ఇమ్మాన్యుయేల్ స్లార్స్ పాల్గొని తమదేశాల నావికాదళ అభివృద్ధి కార్యక్రమాల అనుభవాలను, భవిష్యత్తు కార్యాచరణను పంచుకున్నారు. శుక్రవారం నాటి సెమినార్‌తో మిలాన్ హార్బర్ పేజ్ ముగిసింది. ఈ వ్యాయామంలో ప్రపంచవ్యాప్తంగా 58 దేశాల ప్రతినిధులు, నావికాదళ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి మిలన్ 2024 సముద్ర దశ విన్యాసం

శనివారం నుంచి ఈ నెల 27 వరకు సముద్ర దశ విన్యాసం జరగనుంది. ఇందులో భారత నౌకాదళ నౌకలు, జలాంతర్గాములు విమానాలు, విదేశాలకు చెందిన 15 నౌకలు ఒక విమానం పాల్గొంటాయి. భారత విమాన వాహక నౌకలు ఐఎన్ఎస్ విక్రమాదిత్య, ఐఎన్ఎస్ విక్రాంత్‌లు భారతదేశం తరపున పాల్గొననున్నాయి. సీ ఫేజ్‌లో భాగంగా భాగస్వామ్య నావికాదళాలు సముద్ర యుద్ధంలో ఉపరితలం, ఉప-ఉపరితలం గాలి వంటి అన్ని డొమైన్‌లలో కసరత్తు చేస్తాయి. భాగస్వామ్య యూనిట్లు ఇంటర్ ఆపరేబిలిటీని ఏకీకృతం చేయడానికి, సముద్రంలో సంయుక్త టాస్క్ ఫోర్సుగా పనిచేయడానికి పరస్పర అవగాహనను పెంపొందించడానికి అధునాతన విన్యాసాలను చేపడతాయని తెలిపారు.

ఆర్‌టిసి బస్సులను సమానంగా కేటాయించాలి

- సిఎస్ జవహర్‌రెడ్డికి అచ్చెన్న లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసి బస్సులను అన్ని పార్టీలకూ సమానంగా కేటాయించేలా చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డికి శుక్రవారం ఆయన లేఖ రాశారు. వైసిపి సిద్ధం సభలకు ఆర్‌టిసి బస్సులను ఎక్కువ తరలించడంతో ప్రయాణికులు గంటల తరబడి బస్టాప్‌లలో వేచిచూడాల్సి వస్తోందని, విద్యార్థులు పరీక్షలకు, ప్రత్యేక తరగతులకు హాజరుకాలేకపోతున్నారని వివరించారు.

నేడు జనసేనతో కలిసి ఆందోళనలు

వైసిపి ప్రభుత్వం ఇసుక అక్రమ దోపిడీకి పాల్పడుతోందని, అక్రమ తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో శనివారం టిడిపి, జనసేన ఉమ్మడిగా ఆందోళనలు నిర్వహిస్తాయని అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇసుక తవ్వకాలు కప్పిపెడుతూ అవాస్తవాలతో కేంద్ర సంస్థలకు మైన్స్ అండ్ జియాలజి డైరెక్టరు వెంకటరెడ్డి లేఖ రాశారని టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణంలో మాట తప్పిన జగన్ : ఎంపి కనకమేడల

పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ, పక్కా గృహాల నిర్మాణం విషయంలో సిఎం జగన్ విఫలమయ్యారని టిడిపి ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ విమర్శించారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు ఇస్తానన్న వ్యక్తి.. కేవలం 5 లక్షలు మాత్రమే నిర్మించారని విమర్శించారు. గృహ నిర్మాణ పథకానికి చంద్రబాబు రెండు సెంట్ల స్థలం ఇస్తే, జగన్ సెంటుకు కుదించారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఇందులో కూడా రూ.7 వేలకోట్ల అవినీతికి పాల్పడ్డారని ఒక ప్రకటనలో ఆరోపించారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు జగన్ చేసే ప్రసంగాలు, కార్యక్రమాలపై ఎన్నికల కమిషన్ దృష్టిసారించాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు.

కార్యాచరణ ప్రకటించకుంటే నిలదీస్తాం

రాజకీయ పార్టీలకు 29వ తేదీ డెడ్‌లైన్ • ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి హెచ్చరిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై రాజకీయ పార్టీలు తమ కార్యాచరణను ప్రకటించకుంటే నిలదీస్తామని ప్రత్యేక హోదా సాధన సమితి హెచ్చరించింది. ఈ మేరకు ఈ నెల 29వ తేదీను డెడ్‌లైన్‌గా విధించింది. ఆలోగా ప్రకటించాలని డిమాండ్ చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలోనూ ఆ అంశాన్ని ప్రకటించాలని డిమాండ్ చేసింది. విశాఖ ఉక్కు, కేజి బేసిన్ నుంచి మొదలైన ముడి చమురు, గ్యాస్ విలువలో 50 శాతం రాయల్టీ రాష్ట్రానికి రావాలనే అంశంపై నిలదీస్తామని డిమాండ్ చేసింది. విజయవాడలో శుక్రవారం ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోతే విద్యార్థి యువజన సంఘాలు చేపట్టబోయే శాంతియుత ఉద్యమ కార్యక్రమాలకు మద్దతిస్తామన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని, జనవరిలో మొదలైన పెట్రోలియం ఉత్పత్తిలో రాష్ట్రానికి 50 శాతం రాయల్టీపై స్టాండింగ్ కమిటీ రికమండేషన్‌పై కేంద్ర ప్రభుత్వం మాట్లాడటం లేదని, 24 గంటల క్రితమే వేలాది పరిశ్రమలకు గుజరాత్‌లో మోడీ శంకుస్థాపన చేశారన్నారు. దాదాపు రూ.9 లక్షల కోట్ల విలువ చేసే పరిశ్రమలను అక్కడికి తరలించుకుపోయారని చలసాని అన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై ఒక తరం దెబ్బతినడంపై కడుపు మండిన యువత, విద్యార్థులు రగిలిపోతున్నారని, వారిని తెలివిగా రాజకీయ భావోద్వేగాలకు కొంతమంది గురి చేస్తున్నారన్నారని, వారి మాయలో పడొద్దని యువతకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపిని చంద్రబాబు, పవన్‌కల్యాణ్, జగన్‌మోహన్‌రెడ్డి ఆహ్వానించడంలో పోటీపడుతున్నారన్నారు. ఢిల్లీలో ఆత్మగౌరవం తాకట్టుపెట్టడమే కాకుండా రాష్ట్రానికి వారిని పిలిచి పాదాభివందన సభ నిర్వహిస్తున్నారా? అని ప్రశ్నించారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వైవి రావు మాట్లాడుతూ.. కేంద్రం దుర్మార్గ విధానాలు తెలిసి కూడా రాష్ట్ర పార్టీలు వాళ్ల వెనుకపడటం శోచనీయమన్నారు. ప్రత్యేక హోదా ఉద్యమంలో యువజన హామీల సాధనలో తమ పార్టీ ముందు నుంచి ఉందని, కచ్చితంగా సాధన సమితి చేసే ఏ కార్యక్రమాలైనా కలిసి చేస్తున్నామన్నారు. బిజెపి అనుకూల పార్టీలను, మోసం చేసిన వారిని దూరం పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ.. గత పదేళ్లుగా ఉద్యమం ఏ రోజూ ఆగలేదని, ఇక మున్ముందు కూడా ఉద్యమం ఆగదన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు ఫణిరాజు మాట్లాడుతూ.. తమ హక్కుల కోసం వెంకయ్యనాయుడు ఇంటి ముందు ప్రాణ త్యాగానికి కూడా తాను సిద్ధపడ్డా నన్నారు. బిసి సంఘాల సమితి నేత టి నరసింహారావు, వైద్యులు ఉప్పల రఘురామ్, జై భారత్ నేషనల్ పార్టీ కార్యదర్శి రవికిరణ్, సిపిఐ నగర కార్యదర్శి కోటేశ్వరరావు, గుంటూరు జిల్లా సమితి అధ్యక్షులు పి మల్లికార్జునరావు, యువజన నాయకులు జిలాని, గోవిందరాజులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రాలకు గట్టి భద్రత

- ఎస్‌పిలతో ప్రతివారం సమీక్షలు
- ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకం
- సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లాల ఎన్నికల అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు. గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని లెక్కింపు కేంద్రాలను ఏర్పాటుచేయాలని సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో సిఇఒ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల సన్నద్ధతకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు, ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులకు సంబంధించి అందే ఫిర్యాదుల పరిష్కారం విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో ఆయా ఫిర్యాదులను పరిష్కరించి తీసుకున్న చర్యలపై నివేదికను సంబంధిత పార్టీల ప్రతినిధులకు, ఫిర్యాదుదారునికి అందజేయాలని సూచించారు. అంతేకాకుండా పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తాంశాలపై కూడా చర్యలు తీసుకుని, సంబంధిత వివరాలను ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో వివరించాలన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చేయాల్సిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ, ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణా నియంత్రణ అంశాలకు సంబంధించి ప్రతివారం సంబంధిత జిల్లాల ఎస్‌పిలతో సమీక్షా సమావేశం నిర్వహించుకోవాలని సూచించారు.

ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ యాప్ ఇప్పటికే సిద్ధంగా ఉందని, ఆ యాప్ ట్రయల్ రన్‌ను మార్చి మొదటి వారంలో నిర్వహిస్తామని అన్నారు. ఈ లోపు ఆ యాప్‌ను సంబంధిత అధికారులు డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులతోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సెర్వైలెన్స్ టీములు, జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీ సభ్యులంతా లాగిన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోనే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని, ఓటర్ల నమోదు, తొలగింపు, మార్పులు, చేర్పులకు సంబంధించిన పెండింగులోని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వీటితోపాటు పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతుల కల్పన, ఎన్నికల అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణతోపాటు పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతోపాటు అదనపు సిఇఒలు పి కోటేశ్వరరావు, ఎమ్ఎన్ హరీందర్ ప్రసాద్, జాయింట్ సిఇఒ ఎ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఇఒ కె విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

డబ్ల్యుటిఒ ఒప్పందాలను ప్రతిఘటించాలి

- 26న నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయాలి
- ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వ్యవసాయ రంగంలో ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రవేశపెట్టిన ప్రతిపాదనలను తీవ్రంగా ప్రతిఘటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయాలని కోరారు. బాలోత్సవ భవన్‌లో రైతు సంఘాల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. ప్రపంచ వాణిజ్య సంస్థ దోహా నగరంలో సమావేశం జరుగుతోందని తెలిపారు. ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రతిపాదనలు వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా వున్నాయని విమర్శించారు. ఆహార భద్రత చట్టాన్ని నిర్వీర్యం చేయాలని ఈ ప్రతిపాదనలు సూచిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రద్దు, వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరను రద్దు చేయాలటువంటి అంశాలను సభ్య దేశాల ప్రభుత్వాలను డబ్ల్యుటిఒ ఆదేశిస్తుందని, అటువంటి ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రతిపాదనలను నిరసిస్తూ రైతులు నిరసన ప్రదర్శనలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య, ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి వెంకటరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య, జిల్లా నాయకులు యల్లమందరావు, రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ, జిల్లా నాయకులు వీరబాబు, జాగృతి రైతు సంఘం రాష్ట్ర నాయకులు మరీదు ప్రసాద్‌బాబు, ఐఎఫ్‌టియు నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర ఉత్తర్వులివ్వం

టెట్-టిఆర్‌టి మధ్య వ్యవధి ఉండేలా చూడాలన్న పిటిషన్‌పై హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

ఎపి ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), ఉపాధ్యాయ నియామక పరీక్ష (టిఆర్‌టి-డిఎస్‌సి)ల నిర్వహణ మధ్య తగిన వ్యవధి ఉండేలా మధ్యంతర ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరించింది. రెండింటికీ మధ్య సముచిత సమయం ఉండేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ పిటిషనర్లు చేసిన అభ్యర్థనను తిరస్కరించింది. మధ్యంతర ఆదేశాలిస్తే తుది ఉత్తర్వులు జారీ చేసినట్లు అవుతుందని వ్యాఖ్యానించింది. ఆ ప్రక్రియలో జోక్యం చేసుకోబోమని జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతివాదులైన పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, పాఠశాల విద్య కమిషనర్లు తమ వాదనలతో కౌంటర్లు దాఖలు చేయాలని నోటీసులు జారీ చేశారు. టెట్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 8న ఇచ్చిన నోటిఫికేషన్, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఈ నెల 12న ఇచ్చిన నోటిఫికేషన్‌లపై శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎం పెద్దిరాజు సహా ఐదుగురు దాఖలు చేసిన వ్యాజ్యాలపై తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేశారు. పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఇబ్బందికరంగా నోటిఫికేషన్లు ఉన్నాయని, వాటి మధ్య తగినంత వ్యవధి ఉండేలా చేయాలని, నోటిఫికేషన్లను రద్దు చేయాలని పిటిషనరు వాదించారు. దీనిపై మధ్యంతర ఉత్తర్వుల జారీకి న్యాయమూర్తి నిరాకరించారు.

దీక్షలో సంఘీభావంగా కూర్చుని నినదిస్తున్న వివి.లక్ష్మీనారాయణ

విశాఖ ఉక్కు పరిరక్షణ తథ్యం

- జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం గత మూడేళ్లుగా కార్మికులు, వివిధ తరగతుల ప్రజలు, ప్రజాసంఘాలు చేస్తున్న సమైక్య పోరాటం వృథా కాబోదని, స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే రక్షించుకోవడం తథ్యమని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు, సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి.లక్ష్మీనారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంటు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల రక్షణకు అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జెఎసి ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 1061వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో మల్కాపురం జోన్ పరిధి హెచ్‌పిసిఎల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సభ్యులు, పెన్షనర్లు కూర్చున్నారు. ఈ దీక్షా శిబిరానికి లక్ష్మీనారాయణ వచ్చి సంఘీభావం తెలిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్యాగాలతో సాధించుకున్న స్టీల్‌ప్లాంట్ ప్రజల సంపద అని అన్నారు. రూ. మూడు లక్షల కోట్ల విలువ గలిగి, లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ.. విశాఖ అభివృద్ధిలో స్టీల్‌ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. దీనిని కార్పొరేట్లకు మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం ప్రజా వ్యతిరేక చర్యని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ అమ్మకం నిలిపి వేసే వరకూ అందరమూ కలిసి ముందుకు సాగుదామని, ఈ ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. జెఎసి చైర్మన్ ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ ఉద్యమాన్ని చీల్చి ప్లాంట్‌ను ముక్కలు చేసి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, స్టీల్‌ప్లాంట్ కార్మికులు, కార్మిక సంఘాలు సమైక్యంగా మోడీ ప్రభుత్వ కుట్రలను భగ్నం చేస్తారని అన్నారు. ఆల్ పెన్షనర్స్ యూనియన్ జిల్లా నాయకులు జివిఎన్ చలపతి మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వ ద్రోహం నుంచి స్టీల్‌ప్లాంట్‌ను రక్షించి భవిష్యత్తు తరాలకు అందించటానికి ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని, యువత, ప్రజలు పెద్ద ఎత్తున దీనిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ దీక్షల్లో హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్యదర్శి పి.సురేష్, నాయకులు కె.రాము, ఎస్.లోకేశ్వరరావు, ఎన్‌వి.రమణ, డి.కిషోర్, ఆల్ పెన్షనర్స్ యూనియన్ నాయకులు జివి.రమణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిధులతో అద్దెకు హెలికాప్టర్లు

- ప్రభుత్వం మారిన తర్వాత ఈ వ్యవహారంపై విచారణ : నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి- తాడేపల్లిగూడెం టౌన్

మరో 45 రోజుల్లో దిగిపోయే ముఖ్యమంత్రి రూ.25 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసి రెండు హెలికాప్టర్లు తీసుకోవడం బాధ్యతారాహిత్యమని జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ప్రభుత్వ నిధులతో అద్దెకు తీసుకుంటున్న హెలికాప్టర్ల వ్యవహారం వెనుక ఉన్న అధికారులు కచ్చితంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం మారిన తర్వాత ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఈ నెల 28న టిడిపి, జనసేన సంయుక్తంగా నిర్వహిస్తున్న బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన శుక్రవారం పరిశీలించారు.

టెట్‌కు 2,67,559 మంది దరఖాస్తు

- వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 2,67,559 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి పరీక్ష ప్రారంభం కానుంది. అభ్యర్థుల హాల్ టికెట్లను aptet.apchss.in వెబ్‌సైట్‌లో పాఠశాల విద్యాశాఖ పొందుపరిచింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైకోర్టు ఎస్‌జిటి పోస్టులకు బిఇడి అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించినట్లు పాఠశాల విద్యాశాఖ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఎస్‌జిటి పోస్టులకు బిఇడి అభ్యర్థులు చెల్లించిన ఫీజును ఆధార్ నెంబరుకు అనుసంధానం చేసిన బ్యాంకు ఖాతాల్లో వారికి తిరిగి జమచేస్తామని ప్రకటించింది. ఈ నెల 27 నుంచి మార్చి ఒకటి వరకు పేపర్-1ఎ, మార్చి 2, 3, 4, 6 తేదీల్లో పేపర్-2ఎ, 5వ తేదీ ఉదయం పేపర్-1బి, మధ్యాహ్నం పేపర్-2బి పరీక్షలు జరుగుతాయని వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా 120 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, అభ్యర్థులు ఎంపిక చేసుకున్న కేంద్రాలను మాత్రమే కేటాయించామని తెలిపింది. ఎస్‌జిటి అభ్యర్థుల్లో 76.5 శాతం మందికి వారు ఎంపిక చేసుకున్న మొదటి ప్రాధాన్యత కేంద్రాన్ని కేటాయించామని పేర్కొంది. పరీక్షా కేంద్రాలపై సందేహాలుంటే ఆయా జిల్లాల విద్యాశాఖ కార్యాలయాలను సంప్రదించాలని వెల్లడించింది. అభ్యర్థుల కోసం టెట్, డిఎస్‌సి హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశామని తెలిపింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అభ్యర్థులు 9505619127, 9705655349, 8121947387, 8125046997 నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చునని వెల్లడించింది.

15 కుటుంబాలకు ఆర్థిక సాయం

- ఉమ్మడి చిత్తూరులో ముగిసిన భువనేశ్వరి పర్యటన

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్, యంత్రాంగం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నారా భువనేశ్వరి పర్యటన ముగిసింది. నాలుగు రోజుల్లో కుప్పం, పలమనేరు, పుంగనూరు, పూతలపట్టు, చిత్తూరు, జీడీనెల్లూరు, సత్యవేడు నియోజకవర్గాల్లో పర్యటించారు. చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక మరణించిన 15 మందిని 'నిజం గెలవాలి'లో భాగంగా పరామర్శించారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.మూడు లక్షల చొప్పున చెక్కును అందజేశారు. కుప్పంలో మూడు అన్నా క్యాంటీన్లను ప్రారంభించారు. మృతుల కుటుంబాల్లోని చిన్నారులకు ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం సత్యవేడు నియోజకవర్గంలో పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వెళ్లారు. సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం వద్ద సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్వాగతం పలికారు. మాజీ మంత్రి అమరనాథరెడ్డి, పనబాక లక్ష్మి, భానుప్రకాష్, నాని, చిట్టిబాబునాయుడు పాల్గొన్నారు.

పిటిషనరుకు రూ.30 వేలు జరిమానా

ప్రజాశక్తి-అమరావతి

కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించిన ఘటనతో సంబంధం లేని ఒక అధికారిని ప్రతివాదిగా చేర్చి కోర్టు విచారణకు హాజరయ్యేందుకు కారణమైన పిటిషనరుకు హైకోర్టు రూ.30 వేలు జరిమానా విధించింది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఛైర్మన్, ఎమ్‌డిని ముంబయి నుంచి కోర్టు ధిక్కరణ కేసుతో సంబంధం లేకపోయినా ప్రతివాదిగా చేసి అనవసరంగా హైకోర్టుకు పిలిపించా రని పిటిషనరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనరు తప్పు వల్ల ఆయనకు అసౌకర్యం కలిగిందని అభిప్రాయపడింది. ముంబయి నుంచి కోర్టుకు హాజరయ్యేందుకు కారణమైన పిటిషనరు రూ.30 వేలను ఆయనకు చెల్లించా లని జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

కారు ప్రమాదంలో ఎమ్మెల్యే దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

సికింద్రాబాద్‌లోని ఆమె నివాసానికి తీసుకెళ్లారు. సాయంత్రం మారేడ్‌పల్లిలోని శ్మశాన వాటికలో నందిత అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. నార్కట్‌పల్లి సమీపంలో ఆమె ప్రయాణిస్తున్న కారు రెండు వారాల క్రితం కూడా ప్రమాదానికి గురైంది. అప్పట్లో ఈ ప్రమాదం నుంచి నందిత సురక్షితంగా బయటపడ్డారు. ఆమె తండ్రి, సీనియర్ నేత సాయన్న గతేడాది ఫిబ్రవరి 19న అనారోగ్యంతో మృతి చెందారు. ఏడాది కాలంలోనే తండ్రి, కుమార్తె మృతి ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. సికింద్రాబాద్ కార్ఖానాలోని నివాసంలో ఎమ్మెల్యే లాస్య నందిత భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, పలువురు ప్రజాప్రతినిధులు నందితకు నివాళు లర్పించిన వారిలో ఉన్నారు.

పేట్రేగుతున్న మతతత్వ శక్తులు

- తమిళనాడు, కేరళ మినహా అన్ని రాష్ట్రాల్లో హింస
- రైతులు రోడ్డెక్కితే కాల్పులా? మోడీ సిగ్గుపడాలి
- ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశంలో నేతలు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

గడిచిన పదేళ్ల కాలంలో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో మినహా దేశమంతటా మతత్వ శక్తులు పేట్రేగిపోయి మహిళలు, రైతులు, కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని ఐద్వా జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు పికె.శ్రీమతి, మరియం థావలే అన్నారు. 2024 ఎన్నికల్లో బిజెపి గెలిస్తే భారత్ మత దేశంగా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పార్టీని గద్దె దించాలని పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగే ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశం (సిఇసి) విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా పికె.శ్రీమతి మాట్లాడుతూ, దేశంలో పదేళ్ల బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు దాసోహమై సామాన్య ప్రజలు, మహిళలు, కార్మికుల జీవన పరిస్థితులను దిగజార్చే చట్టాలను చేసిందన్నారు. వీటన్నిటిపై ఐద్వా సిఇసిలో చర్చించి పోరాట కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలిస్తే ఒకే దేశం, ఒకే భాష, ఒకే ఎన్నిక, ఒకే ఆహారం విధానం 'డిక్లేర్' చేసే దిశగా ఆర్ఎస్ఎస్ ప్లాన్ రూపొందించిందన్నారు.

దేశ సమాఖ్య వ్యవస్థ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై అనేక రూపాల్లో బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులు దాడి చేస్తున్నాయని తెలిపారు. ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారంపై సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు బిజెపికి ముఖ్యంగా ప్రధానికి, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు చెంపపెట్టు వంటిదన్నారు. సబ్ కా సాత్... సబ్ కా వికాస్ అని మోడీ ప్రభుత్వం చెబుతోందని, ఇది కేవలం కార్పొరేట్ సంస్థలకే వెలుగునిస్తోందని వివరించారు.

ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు పికె.శ్రీమతి

దేశమంతటా బ్లాక్ ఫ్రై డే : మరియం థావలే

దేశంలో హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లోనూ, ఢిల్లీ రాజధానిలోనూ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు పోరాడుతుంటే వారిపై మోడీ సర్కారు కాల్పులు జరపడం, భాష్పవాయువులు ప్రయోగించడం, నీటి ఫిరంగులను ఉపయోగించడం శోచనీయమని ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం థావలే అన్నారు. ఒక రైతు మరణానికి కారణమైన మోడీ సర్కారుపై శుక్రవారం దేశమంతటా బ్లాక్ ఫ్రై డే జరిగిందని, విశాఖలో ఐద్వా సిఇసిలో కూడా నల్లబ్యాడ్జీలు పెట్టుకుని సమావేశంలో పాల్గొన్నామని తెలిపారు. రైతులను అడ్డుకోడానికి భారీ ఇనుప కంచెలు, బారికేడ్లు, రోడ్లపై మేకులు కొట్టి రైతుల రక్తం కళ్ల చూసిన మోడీ సర్కారు ఒక్క క్షణం కూడా అధికారంలో కొనసాగే అర్హత లేదన్నారు. ప్రజలు, కార్మికుల ప్రజాస్వామ్య పోరాటాలను, రైతుల ఉద్యమాలను అణచివేస్తోందని వివరించారు. దేశంలో నిరుద్యోగం భారీగా పెరిగిపోవడంతో యువత గంజాయి, డ్రగ్స్, ఆన్‌లైన్ జూదాల వైపు దారిమళ్లిపోతున్నారని, మహిళలపై అత్యాచారాలు, వేధింపులూ పెరిగిపోతున్నాయని, అయినా, మోడీ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తోందని అన్నారు. రైతుల, గిరిజనుల భూములను అనేక రాష్ట్రాల్లో గుంజుకుని పీసా చట్టాన్ని నిర్వీర్యం చేసి అదానీకి వేల ఎకరాలు దఖలు పరిచేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు.

స్వయం సహాయక గ్రూపుల రుణాలు రద్దు చేయాలి : ఎస్ పుణ్యవతి

ఐద్వా ఆలిండియా కోశాధికారి ఎస్.పుణ్యవతి మాట్లాడుతూ, దేశంలో కార్పొరేట్లకు మోడీ రూ.15 లక్షల కోట్లు రుణమాఫీ చేశారని, దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్న స్వయం సహాయక మహిళా సంఘాల రుణాలను ఎందుకు రద్దు చేయరని ప్రశ్నించారు. బిజెపి పాలనలో ధరల పెరుగుదలతో దేశంలో అనేక కుటుంబాలు ఆర్థికంగా కునారిల్లిపోతున్నాయని, గతంలో రూ.500 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర రూ.1,200కు పెంచడంపై రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాల కోడలు అని చెప్పుకునే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మహిళల బాధలు కనబడలేదా? అంటూ నిలదీశారు. అన్నం పెట్టే రైతు రోడ్డెక్కితే కాల్పులు జరపడానికి మోడీకి సిగ్గుందా? అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, విశాఖ జిల్లా అధ్యక్షులు బి.పద్మ, కార్యదర్శి వై.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

1న విశాఖకు ప్రధాని మోడీ !

- కేంద్ర ప్రాజెక్టులకు శ్రీకారం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

మార్చి ఒకటిన దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విశాఖకు రానున్నట్లు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా వెల్లడవుతోంది. 2024 ఎన్నికలకు ముందు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విశాఖ పర్యటనకు రావడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందన్న విషయాన్ని విశాఖకు చెందిన బిజెపి నేతలు చెబుతున్నారు. ఇందుకు సంబంధించి గడిచిన రెండు రోజులుగా విశాఖలోని ప్రభుత్వ రంగ సంస్థలైన పోర్టు ట్రస్ట్, హెచ్‌పిసిఎల్, స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి ఏయే పనులు ప్రగతిలో ఉన్నాయో తెలుసుకునే దిశగా బిజెపి శ్రేణులు కసరత్తు చేస్తున్నారు. వైజాగ్ పోర్టులో రూ.700 కోట్ల విలువైన పిపిపి ప్రాజెక్టులు, క్లీన్ అండ్ గ్రీన్ ప్రాజెక్టులకు మోడీ శ్రీకారం చుట్టనున్నారు. హెచ్‌పిసిఎల్‌లో రఫ్ యూనిట్ డి హైడ్రోజన్, డి ఆక్సిజన్ సల్ఫర్ యూనిట్‌ను పెట్రోల్‌లో సల్ఫర్ కంటెంట్ సమతుల్యత చూసే యూనిట్, క్రూడ్ ఆయిల్ స్టోర్డ్ యూనిట్‌ను ప్రారంభించనున్నారు. డీజిల్, పెట్రోల్, కిరోసిన్‌ను ఈ స్టోర్డ్ యూనిట్ నుంచి క్రూడ్ ఆయిల్‌ను వేరుచేసి వివిధ యూనిట్లకు పంపించే యూనిట్‌ను, ఎల్‌పిజి గ్యాస్ వాసన రావడానికి లిక్విడ్ కలిపే విభాగాన్ని ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది.

రైల్వే జోన్, స్టీల్‌ప్లాంట్‌పై ప్రకటన లేనట్టే

రైల్వే జోన్‌కు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ఇప్పటికే బిజెపి పెద్దలు వాదిస్తున్నారు. ఈ విషయంపై మోడీ మాట్లాడే అవకాశం లేదన్నది బిజెపి శ్రేణులు చెబుతున్నాయి. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై యథాతథ స్థితి కొనసాగుతుందన్నది బిజెపి నేతలు స్పష్టం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపిని బలోపేతం చేయడం, విశాఖ ఎంపీ సీటును గెలిపించుకులా తమ పార్టీ కేంద్రీకరించిందని ఆ పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది.

బొండపల్లిలో దారుణం

- తండ్రి, పిన్నిని హత్య చేసిన కొడుకు

ప్రజాశక్తి-బొండపల్లి (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా బొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం దారుణం చోటుచేసుకుంది. తండ్రి, పిన్నిని మొదటి భార్య కొడుకు విచక్షణారహితంగా నరికి హత్య చేశాడు. పోలీసుల కథనం ప్రకారం...బొండపల్లిలోని దళిత కాలనీకి చెందిన డోల రాము (55), లక్ష్మి దంపతులకు కుమారులు పైడిరాజు, లక్ష్మణరావు ఉన్నారు. మొదటి భార్య లక్ష్మితో మనస్పర్థలు రావడంతో బొండపల్లి మండలం గిట్టుపల్లి గ్రామానికి చెందిన సూర జయలక్ష్మి (30)ని రాము రెండో వివాహం చేసుకున్నాడు. వీరికి ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు. పైడిరాజు విశాఖలో ఉద్యోగం చేస్తూ అక్కడే ఉంటున్నాడు. రెండో కుమారుడు లక్ష్మణరావు కూలిపనులు చేసుకుంటూ అదే కాలనీలో వేరుగా ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం తండ్రి రాముతోపాటు పిన్ని జయలక్ష్మిని లక్ష్మణరావు కత్తితో నరికి చంపాడు. దీంతో వారు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. నిందితుడు లక్ష్మణరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హత్యకు కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో కుమారుడు ఈ దారుణానికి ఒడిగినట్లు సమాచారం.

లోకేష్‌ను రెండోసారి ఓడిస్తాం

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

రానున్న ఎన్నికల్లో నారా లోకేష్ రెండోసారి ఓటమి పాలవ్వడం తథ్యమని గుంటూరు జిల్లా మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. పట్నంలోని పెద్ద కోనేరు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి, నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త గంజి చిరంజీవితో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో బిసి అభ్యర్థికి వైసిపి అసెంబ్లీ సీటును కేటాయించిందని తెలిపారు. గుంటూరు ఎంపి, మంగళగిరిలో ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపునకు కషి చేస్తానని చెప్పారు. గతంలో ఐదేళ్లపాటు మంత్రిగా పని చేసిన నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గం అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు వైసిపి నుంచి బరిలో దిగుతున్న లోకల్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పెద్ద కోనేరు మరమ్మతు పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

నాలుగు వేలకు పైగా కియా కార్లు వెనక్కు

న్యూఢిల్లీ : కియా ఇండియా తన నాలుగు వేల పైగా సెల్టోస్ ఎస్‌యువి కార్లలో లోపాలు ఉన్నట్లు గుర్తించింది. 4,358 యూనిట్ల సివిటి వర్షన్ కార్లను రీకాల్ చేస్తున్నట్లు కియా ఇండియా శుక్రవారం తెలిపింది. వీటిలోని ఎలక్ట్రానిక్ ఆయిల్ పంప్ కంట్రోలర్‌లో లోపాలు ఉన్నట్లు గుర్తించింది. దీన్ని మార్చేందుకు రీకాల్ చేస్తున్నట్లు తెలిపింది. గతేడాది ఫిబ్రవరి 28 నుంచి జులై 13 మధ్య తయారైన సివిటి వర్షన్ కార్లను రీకాల్ చేస్తున్నామని వెల్లడించింది. వీటిని స్వచ్ఛందంగా రీకాల్ చేస్తున్నామని, ఉచితంగా ఎలక్ట్రానిక్ ఆయిల్ పంప్ కంట్రోలర్‌ను మార్చి ఇవ్వనున్నట్లు పేర్కొంది.

ఇలువియాకు ఫైర్‌సైడ్ వెంచర్స్ నిధులు

న్యూఢిల్లీ : ఫైర్‌సైడ్ వెంచర్స్, మల్టీప్లై వెంచర్స్ నుంచి సిరీస్ ఎ ఫండింగ్‌లో నిధులు సమీకరించినట్లు ప్రొఫెషనల్ హెయిర్‌కేర్ స్టార్టప్ ఇలువియా తెలిపింది. ఈ నిధులను ఉద్యోగుల నియామకాలు, పరిశోధన, అభివృద్ధిని పెంపొందించడం, బ్రాండ్ మార్కెటింగ్ విస్తరణకు ఉపయోగించనున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. కాగా ఎంత మొత్తం నిధులను సమీకరించిందనే విషయాన్ని వెల్లడించలేదు.

రిలే దీక్షలకు మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదుల దీక్షలు

- మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రభుత్వం తెచ్చిన భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ గుంటూరు జిల్లా కోర్టు వద్ద న్యాయవాదులు చేస్తున్న రిలే దీక్షలు శుక్రవారంనాటికి 52వ రోజుకు చేరాయి. గుంటూరు బార్ అసోసియేషన్, ఆల్ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేస్తున్న దీక్షలకు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 52 రోజులుగా న్యాయవాదులు దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. భూములకు సంబంధించిన కేసులు న్యాయస్థానాలతో సంబంధం లేకుండా రెవెన్యూ వ్యవస్థకు సర్వాధికారాలు కట్టబెట్టడం తగదన్నారు. ఈ చట్టం వల్ల పేదలు, రైతులు భూములు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రభుత్వ భూములను కారుచౌకగా అభివద్ధి పేరుతో పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందని, దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు నర్రా శ్రీనివాస్, ఉమేష్ చంద్ర పాల్గొన్నారు.

ఎయులో గంజాయి కలకలం

- ఏడుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఆంధ్రా యూనివర్సిటీలోని శ్రీ కృష్ణదేవరాయ హాస్టల్‌లో గురువారం అర్ధరాత్రి ఏడుగురు విద్యార్థులు గంజాయి తాగుతూ పట్టుబడ్డారు. పోలీసుల కథనం ప్రకారం... గురువారం రాత్రి విద్యార్థులు గంజాయి తాగుతున్నట్లు సమాచారం అందడంతో సెక్యూరిటీ సిబ్బంది అక్కడికి చేరుకొని తనిఖీలు చేశారు. విషయాన్ని ఆంధ్ర యూనివర్సిటీ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మహమ్మద్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శ్రీ కృష్ణదేవరాయ హాస్టల్ రూమ్ నెంబర్ 78కి పోలీసులు చేరుకున్నారు.

యూనివర్సిటీలో ఎంఎస్‌సి చదువుతున్న చదలవాడ దినేష్, దారా ప్రమోద్‌తోపాటు బయట నుంచి వచ్చిన వారి స్నేహితులు వంగలపూడి జైసుమంత్, కారంపూడి సాయి గౌతమ్, బెహరా భార్గవ్ పాత్రో, బుడుగుర్తు దుర్గాప్రసాద్, జుట్టు కృష్ణవంశీ కలిసి గంజాయి సిగరెట్లు కాల్చడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి గంజాయి సిగరెట్లు, ఐదు గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై శుక్రవారం ఎఫ్ఐఆర్ నమోదు చేశామని త్రీటౌన్ పోలీసులు తెలిపారు.

ఏడు కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశకి-కావలి, అనంతపురం క్రైం

అనంతపురం జిల్లా గుంతకల్లులో గంజాయి విక్రయిస్తున్న ఏడుగురిని, నెల్లూరు జిల్లా కావలిలో గంజాయి సేవిస్తున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన పోలీసుల వివరాల మేరకు.. సునాని రుగ్దార్ అనే నిందితుడు ఒడిశా నుంచి గంజాయి తీసుకువచ్చి నెల్లూరు జిల్లా కావలికి చెందిన కుంబా ఉదయ్, దేవరకొండ నిఖిల్, షేక్. షాహిద్, వల్లెపు అభినయ్, పంది పట్ల దేవదానం, పల్లెబోయిన ఈశ్వర్ సాయి, దుంపల జాన్ వసంత్‌కు విక్రయించేవారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు నగరంలోని పాపిరెడ్డి చెరువు సమీపాన ఎనిమిది మందిని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.18 వేలు విలువైన 900 గ్రాముల గంజాయి, 100 ఎంజి ట్యాబ్లెట్స్ పది షీట్లు, 100 సిరంజులు, 100 డిస్టిల్డ్ వాటర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

అనంతపురం జిల్లా గుంతకల్లు షికారీ కాలనీకి చెందిన షికారీ నాగు, షికారీ మంజుల, కర్నూలు జిల్లాకు చెందిన నరసప్ప, ఎర్రతోట లక్ష్మన్న, పోయింటి ఈరన్న, అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలానికి చెందిన నిస్సార్ అహ్మద్, అనంతపురం రూరల్ తాటిచెర్లకు చెందిన మేకల ప్రసాద్‌లు ఒక ముఠాగా ఏర్పడి గంజాయిని విక్రయించేవారు. ఎర్రతోట లక్ష్మన్న, పోయింటి ఈరన్నల నుంచి మిగతా వారు గంజాయి కొనుగోలు చేసేవారు. ఒక కిలో రూ.11 వేలకు కొనుగోలు చేసి ఒక్కో ప్యాకెట్ రూ.150 చొప్పున 300 ప్యాకెట్లను గుంతకల్లు, అనంతపురం, గుత్తి, బుక్కరాయ సముద్రం మండలాల్లో విక్రయించేవారు. పోలీసులకు అందిన సమాచారంతో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి 6.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి అన్బురాజన్ తెలిపారు.

గెలాక్సీల్లో నూతన వన్ యుఐ 6.1 అప్‌డేట్

గూర్‌గావ్ : సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ తన గెలాక్సీ ఫోన్లలో నూతన వన్ యుఐ 6.1 అప్‌డేట్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. ఈ ఆప్‌డేట్ గెలాక్సీ ఎస్ 23 సిరీస్, ఎస్ 23 ఎఫ్ఇ , జెడ్ ఫోల్డ్ 5, జెడ్ ఫ్లిప్ 5, టాబ్ ఎస్9 సిరీస్‌లలో అందుబాటులో ఉంటుందని తెలిపింది. దీన్ని మార్చి నుండి అందుబాటులోకి తెస్తున్నట్లు పేర్కొంది.

ఇ-చలానాలు రద్దు చేయాలి

- ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఆటో, క్యాబ్ వాహనాలపై విధించిన ఇ-చలానాలను రద్దు చేయాలని, అస్తవ్యస్తంగా ఏర్పాటు చేసిన స్టాప్‌లైన్, సిసి కెమెరాలు నిలిపివేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఏలూరు నగరంలో సిగ్నల్ వ్యవస్థ అత్యంత అధ్వానంగా ఉందని, సిగ్నల్ వ్యవస్థతోపాటు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు లోపభూయిష్టంగా ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వం, అధికారులు ఏర్పాటు చేసిన సిసి కెమెరాల వల్ల ఆటో, క్యాబ్ డ్రైవర్లు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిసి కెమెరాలనేవి నేరస్తులను గుర్తించడానికి ఉపయోగపడాలేగాని, ప్రజలపై భారాలను మోపేందుకు ఉపయోగించడం అన్యాయమన్నారు. వీటిని వెంటనే నిలిపివేయాలని, ఇ-చలానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రవాణా రంగాన్ని దెబ్బతీసేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెం.21ను రద్దు చేయాలని, ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడి మరణించిన డ్రైవర్లను ప్రభుత్వాలు ఆదుకోవడం లేదని, అటువంటి పరిస్థితుల్లో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ, తమిళనాడు తరహాలో సమగ్ర సంక్షేమ చట్టాన్ని చేయాలని రవాణా రంగ కార్మికులను ఆదుకునేలా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. రిలే నిరాహార దీక్ష రెండవ రోజు శిబిరాన్ని డ్రైవర్లకు దండలు వేసి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి సోమయ్య ప్రారంభించారు. అనంతరం డ్రైవర్లకు నిమ్మరసం ఇచ్చి ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.సుందరయ్య, సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్ దీక్షలను విరమింపజేశారు. కార్యక్రమంలో రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జె.గోపీ పాల్గొన్నారు.

నేటి నుంచి వండర్‌లా ప్రత్యేక ఆఫర్

హైదరాబాద్ : అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చైన్ వండర్‌లా హాలిడేస్ పర్యాటకులను ఆకర్షించడానికి కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. హైదరాబాద్, కొచ్చీ, బెంగళూరులోని పార్కుల్లో ఫిబ్రవరి 24 నుండి 29వ తేదీ వరకు లీప్ వీక్ ఆఫర్‌నలో భాగంగా కేవలం రూ.929 ధరతో పార్క్‌లోకి ప్రవేశించవచ్చని పేర్కొంది. అదే విధంగా రూ.1,229తో పార్క్ టిక్కెట్, ఫుడ్‌తో కూడిన కాంబో టిక్కెట్‌లను కొనుగోలు చేసే అవకాశం కూడా అందిస్తున్నట్లు తెలిపింది.

నమోదిత కార్యాలయం: 601 & 602, పెనిన్సుల బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ ఎ, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400013.

DCB BANK

బహిరంగ ప్రకటన

అభరణాల వేలం మరియు ఆహ్వాన ప్రకటన

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు డిసిబి బ్యాంక్ లిమిటెడ్ (డిసిబి బ్యాంక్)లో తాకట్టు పెట్టిన ఆభరణాలపై డిసిబి బ్యాంక్ లిమిటెడ్ నుండి పొందే సౌకర్యాలలో మొత్తం బకాయిలను చెల్లించవలసిందిగా నోటీసులు జారీ చేయబడ్డాయి. తాకట్టుపెట్టిన ఆభరణాలు మొత్తం బకాయిలు చెల్లించడంలో విఫలమైనందున మేము వాటిని వేలం వేయడానికి నిర్బంధించబడ్డాము. డిసిబి బ్యాంక్ లిమిటెడ్ ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా(ల)ని తొలగించుటకు /వేలం తేదీ(ల)ని మార్చడానికి అధికారం కలిగి ఉంది. వేలం ఆన్‌లైన్‌లో https://egold.auctiontiger.net ద్వారా 06.03.2024 & 07.03.2024 మ.12:00 నుండి 03:00 గంటల వరకు నిర్వహించబడుతుంది.

క్ర. సం	ఖాతాదారుని ఐడి	ఖాతాదారుని పేరు	ప్రాంతం/ప్రదేశం
1	103472909	మహేష్ బాబు అవుల	అకివీడు
2	103863241	రాజీవ్ కె విజె	చిట్టివలస
3	102796522	కాకుమాను సౌజన్య	గుంటూరు
4	104361315	గరికన సురేష్	పాయకరావుపేట
5	101927245	రామాల గణేశ్వరరావు	పాయకరావుపేట
6	102676393	మద్దిమిశెట్టి దిలీప్	పేరూరు
7	104357982	సుంకర వినయ్ శివ కుమార్	పేరూరు
8	102858282	పైలా లక్ష్మి ప్రసన్న	రాజమండ్రి
9	102299636	కార్తీక్ దేవరాజుగట్టు	విజయవాడ
10	100969385	మెండు జి గణేష్	విజయవాడ
11	105457503	ములకలపల్లి భాస్కరరావు	విశాఖపట్నం
12	105775016	పి రాజు	విశాఖపట్నం
13	105324239	వాసుపల్లి రేవతి	విశాఖపట్నం
14	103287122	వురుగుటి చిరంజీవి	విశాఖపట్నం

షెడ్యూల్ వేలం తేది ముందు వరకు ఉన్న వడ్డీ మరియు చార్జీలతో పూర్తి బకాయిలు చెల్లించే వసతిని సంబంధిత రుణగ్రహీతలు/తాకట్టుదారులకు చివరిగా ఒక అవకాశం ఇవ్వడమైనది, విఫలమైతే ఈ ఆభరణాలు వేలం వేయడం జరుగుతుంది. షెడ్యూల్డ్ వేలం తేదిలలో అత్యధిక బిడ్డరుదారుకు ఐటంల వేలం పూర్తి కాలేకపోతే తదుపరి నోటీసు లేకుండా ఏదేని ఇతరు రోజు/(ల)లో వేలం నిర్వహించబడుతుంది. బిడ్ల వేలం మరియు అంగీకారంలో పాల్గొనడం డిసిబి బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది.
దయచేసి గమనించవలసింది ఏమనగా వేలం **"ఏది ఎక్కడ ఉందో", "అది అక్కడ అలాగే", "ఏది ఏమైనా ఆ పద్ధతిగా" మరియు "నో రికోర్స్ లేకుండా ప్రాతిపదికన"** జరుగును మరియు ఆభరణాలు లేదా వాటి వేలంకు సంబంధించి ఏవేని క్లెయింలు, వివాదాలు, అభ్యంతరాలకు డిసిబి బ్యాంక్ బాధ్యత వహించదు. వేలంలో పాల్గొనుటకు బిడ్డరుదారులు వివరణాత్మక నిబంధనలు & షరతుల కొరకు దయచేసి https://egold.auctiontiger.net ను దర్శించండి.

తేది: 24-02-2024
సం/- అధీకృత అధికారి, డిసిబి బ్యాంక్ లిమిటెడ్

సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ ప్రక్రియ నిలిపేయాలి

- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తున్న రేషనలైజేషన్ ప్రక్రియను వెంటనే నిలిపేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎపి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం సంక్షేమ సమాఖ్య రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె అనూరాధ, ఎం గురుస్వామి నేతృత్వంలోని ప్రతినిధుల బృందం.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాలశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌జైన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలైన ప్రొబేషన్ డిక్లరేషన్, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు, గతంలో ప్రొబేషన్ డిక్లేర్ ఆలస్యం వల్ల ఆ కాలానికి రావాల్సిన అరియర్స్, జాబ్‌చార్ట్ అమలు, నిర్దిష్ట ప్రమోషన్ ఛానెల్ వంటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. రేషనలైజేషన్ పేరుతో సచివాలయ ఉద్యోగులను బదిలీ చేయాలనే ప్రక్రియను మొదలుపెట్టడంతో వారు ఆందోళ చెందుతున్నారన్నారు. గతంలో జరిగిన బదిలీల్లో దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమందికి మాత్రమే బదిలీలు జరిగాయని, మిగిలిన ప్రక్రియ పూర్తయిన తర్వాత రేషనలైజేషన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. సచివాలయ నిర్వహణలో కీలక భూమిక పోషిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్, వార్డు వెల్ఫేర్ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీని బదిలీ చేయడం వల్ల ఆయా సచివాలయాల నిర్వహణ కుంటుపడే ప్రమాదం ఉందని తెలిపారు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

రికవరీ ఆఫీసర్-II కార్యాలయము: 31-31-21, ... విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2567045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు

RP/672/2018 In OA/945/2016

(3) తేది 29.12.2023 నాటికి బకాయి రూ. 9,31,48,421/- ...

(4) ... https://www.bankeauctions.com ...

బిడ్ల సమర్పించుటకు చివరి తేదీ: 27.03.2024, సా. 4 గం.ల వరకు — వేలం తేదీ: 30.03.2024

షెడ్యూలు	ఆస్తి యొక్క వివరణ	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయము*
షెడ్యూల్-ఎ & షెడ్యూల్-బి	2022 చ.గ.ల ఖాళీ స్థలం (1401 + 621 చ.గ.లు)	రూ. 85,00,000/-	రూ. 8,50,000/-	రూ. 10,000/-	ఉ.11.00 గం.ల - మ. 12.00 గం.ల వరకు

(5) ... https://www.bankeauctions.com ... ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com

(6) ... https://www.bankeauctions.com ...

మొత్తం 2022 చ.గ.లు (1401 చ.గ.లు + 621 చ.గ.లు) ఖాళీ స్థలం. ...

సం/- ... రికవరీ ఆఫీసర్-II, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్

రికవరీ ఆఫీసర్ కార్యాలయము: 31-31-21, ... విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro1.drt_vskp@outlook.com. ఫోన్: 0891-2557044

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు

R.P. No. 141 of 2018 in OA No. 648 of 2016

(2) ... రూ.4,06,97,709/- ...

(3) తేది 31.01.2024 నాటికి బకాయి రూ. 9,86,04,267.03/- ...

(4) ... https://www.bankeauctions.com ...

బిడ్ల సమర్పించుటకు చివరి తేదీ: 22.03.2024, సా. 4 గం.ల వరకు — వేలం తేదీ: 28.03.2024

షెడ్యూలు	ఆస్తి వివరణ	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయము*
షెడ్యూల్-ఎ ఆస్తి	మొత్తం 4840.00 చ.గ.లు ... ఖాళీ స్థలం	రూ. 28,00,000/	రూ. 2,80,000/-	రూ. 10,000/-	ఉ. 11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు
షెడ్యూల్-బి ఆస్తి	మొత్తం 2952.4 చ.గ.ల లేదా 2480 చ.మీ.ల ఖాళీ స్థలం	రూ. 35,42,000/-	రూ. 3,54,288/	రూ. 10,000/	

(5) ... https://www.bankeauctions.com ... ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com

(6) ... https://www.bankeauctions.com ...

(7) ... IFSC Code:CNRB0006682 ...

సంపాదకీయం

రైతులపై రాక్షసత్వం

పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, రుణ మాఫీ తదితర డిమాండ్లతో రైతులు బుధవారం చేపట్టిన 'ఢిల్లీ చలో'ను పంజాబ్-హర్యానా సరిహద్దులో పోలీసులు రక్తసిక్తం కావించడం సర్కారు అమానుషత్వానికి పరాకాష్ట. హర్యానా బిజెపి ప్రభుత్వ క్రూరత్వానికి శుభకరణ్ సింగ్ అనే 21 ఏళ్ల యువ రైతు బలికాగా మరో 25 మంది గాయపడ్డారు. పంటలకు కనీస మద్దతు ధర కావాలని కోరడమే నేరమన్నట్లు హర్యానా ప్రభుత్వం అన్నదాతలపై ఉక్కుపాదం మోపింది. రైతులను శత్రువుల్లా చూసి, వారిని అడ్డుకోవడానికి అడుగడుగునా సిమెంటు బారికేడ్లు, ఇనుప ముళ్ల కంచెలు పెట్టింది. కనీస మద్దతు ధర చట్టం తెచ్చేవరకు పోరాటం సాగించి తీరుతామంటూ ముందుకు వెళ్లేందుకు యత్నించిన రైతులపై పోలీసులు రబ్బర్ బులెట్లు, బాష్పవాయువు, జల ఫిరంగులతో తీవ్ర స్థాయిలో విరుచుకుపడి ఒక యువకుడ్ని బలిగొన్నారు. కాల్పులకు ఉసిగొలిపిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, హర్యానా సిఎం ఖట్టర్ నైతిక బాధ్యత వహించి తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలన్న సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్ ఎంతో న్యాయమైనది. రైతులపై దమనకాండకు పాల్పడిన పోలీసులపై సెక్షన్ 302 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతోపాటు ఘటనపై సుప్రీంకోర్టు ప్రస్తుత న్యాయమూర్తి చేత విచారణ జరిపించాలనడమూ సహేతుకమే!

రైతులపై విశృంఖలంగా విజృంభించడమేగాక ఆ ఉద్యమాన్ని అన్నివిధాలా అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం యత్నించడం దారుణం. రైతులకు అద్దెకిచ్చిన జెసిబి, ప్రొక్లెయినర్లను వాటి యజమానులు వెనక్కి తీసుకోవాలని, లేకపోతే సీజ్ చేస్తామని హర్యానా పోలీసులు బెదిరించడం గర్హనీయం. నిరసనతో ముడిపడి ఉన్న 177 ఖాతాలను తాత్కాలికంగా బ్లాక్ చేయాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐ.టి మంత్రిత్వశాఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఆదేశించింది. సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' (ట్విట్టర్) ఈ చర్యలతో తాము విభేదిస్తున్నామంటూనే దేశంలో పలువురి ఖాతాలు, పోస్టులను నిలిపేసింది. నిరసన గళాన్ని అణచివేయడానికి భారత ప్రభుత్వం ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతోందని ఎక్స్ బహిరంగ ప్రకటనతో యావత్ ప్రపంచానికి వెల్లడయింది. ఇటువంటి చర్యలతో కేంద్ర బిజెపి ప్రభుత్వం మరింత భ్రష్టుపట్టిపోతుందే తప్ప ఉద్యమం చెక్కు చెదరదు సరికదా 'బంతిని నేలకేసి కొడితే మరింత ఎత్తుకు ఎగిరిన' చందంగా ముందడుగు వేస్తుందని అర్థం చేసుకోవడం మంచిది.

కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ల సంయుక్త వేదిక, ఎస్‌కెఎంల పిలుపు మేరకు జిల్లా, స్థానిక, గ్రామ స్థాయిలో రైతులు, కార్మికులు శుక్రవారం బ్లాక్ డే పాటించారు. దేశవ్యాప్తంగా పలు రూపాల్లో నిరసన తెలిపారు. న్యాయసమ్మతమైన డిమాండ్ల కోసం ఉద్యమిస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా మార్చి 14న ఢిల్లీలో భారీ కిసాన్ మజ్దూర్ మహా పంచాయత్ నిర్వహణకు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చింది. అబుదాబీలో డబ్ల్యుటిఓ కాన్ఫరెన్స్ ప్రారంభం కానున్న సందర్భంగా ఆ రోజున అంటే ఫిబ్రవరి 26న క్విట్ డబ్ల్యుటిఓ డేగా పాటించాలని, జాతీయ, రాష్ట్ర రహదారులపై ట్రాక్టర్లతో కవాతు నిర్వహించాలని ఎస్‌కెఎం పిలుపునిచ్చింది. ఈ విధంగా దశలవారీగా రైతు ఉద్యమం తన పరిధిని విస్తరిస్తూ ముందుకు సాగుతోంది. ప్రపంచాన్ని కబళించాలని చూస్తోన్న సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాట పదును పెంచడం ముదావహం. కేంద్ర ప్రభుత్వం ఇంకా చర్చల పేరిట కాలయాపన చేయకుండా రైతుల న్యాయమైన డిమాండ్లను ఇప్పటికైనా అంగీకరించాలి. ప్రభుత్వం సానుకూలంగా స్పందించేవరకు ఉద్యమం ఆపేది లేదని రైతు నేతలు స్పష్టం చేసినందున అది మరింత ఉధృతమవుతుంది. రానున్న ఎన్నికల్లో కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనను కూకటి వేళ్లతో పెళ్లగిస్తుంది. జాగో మోడీ సర్కార్!

మహనీయుల మాట

ఒక దేశం గొప్పతనం
ఆ దేశం
ప్రజలకు కల్పించిన హక్కులపై
ఆధారపడి వుంటుంది.

-హెచ్.జె.లాస్కీ
బ్రిటిష్ ఆర్థికవేత్త.

గాంధీ రాముడు రామ మందిరంలో లేడు

విమర్శ

సుదర్శన్ అయ్యంగార్

అన్ని మతాలకు సంబంధించిన ప్రజలు నివసిస్తున్న, ఒక శతాబ్దానికి పైగా హిందూ ముస్లిం ఘర్షణలు ఉన్న భారతదేశంలో రాముడిని ఒక ఆదర్శవంతమైన వ్యక్తిగా, అన్ని సమస్యలకు రామనామమే పరిష్కారమనే దానిని సమర్థించడంలో ఉన్న లోతైన, తీవ్రమైన చిక్కులు గాంధీకి తెలుసు. దురుద్దేశంతోనే బ్రిటీష్ వారు భేదాభిప్రాయాలను సృష్టించి చీలికల్ని తీవ్రం చేశారు. దాని కారణంగా ఆయన ఎప్పుడూ కూడా దేవాలయాలను, మసీదులను, చర్చ్ లను సందర్శించకుండా చాలా జాగ్రత్త వహించాడు.

గాంధీజీ 1948లో 'హే రాం' అంటూ తుది శ్వాస విడిచాడు. రాముని ప్రభావం మోహన్ దాస్ కరంచంద్ గాంధీ మీద తన బాల్యం నుండి ఉంది. అయితే ఆయన ఉదహరించే రామ నామం దేవాలయంలో కనిపించే విగ్రహం కాదు. లేదా ఒక ఆచారంగా పద్యాన్ని కంఠస్థం చేయడం అంతకన్నా కాదు. దానికి బదులుగా అది హృదయంలో చాలా లోతైన విషయం.

రామ రాజ్యం - కొత్త అర్థం

రాజకీయాల ప్రక్షాళన, వ్యావహారిక మత సంస్కరణ కోసం పని చేయాలని గాంధీ లక్ష్యంగా పెట్టుకున్నాడు. తన ప్రసంగాలలో రాముడికి, రామ నామం, రామ రాజ్యానికి ఒక కొత్త అర్థాన్ని ఇచ్చాడు. ప్రార్థన రూపంలో తన హృదయాంతరాల్లో నుండి రామ నామాన్ని ఆలపించడం ద్వారానే ఆయన నిరంతర స్వీయ ప్రక్షాళనా ప్రయాణం సాగింది.

మార్చి 18, 1933 లో 'హరిజన్' పత్రికలో ప్రసిద్ధి చెందిన విశ్వాసాల్ని, ఆచారాల్ని విమర్శించే ఒక పాఠశాల ఉపాధ్యాయుడు లేవనెత్తిన మూడు ప్రశ్నలను ఉదహరించి, వాటికి సమాధానాలు చెప్పాడు. మొదటిది: "శ్రీరామచంద్రుడ్ని అనుసరిస్తున్న ఓ హిందువు కూడా దేవాలయానికి వెళ్ళి, ఆయన విగ్రహాన్ని చూడాల్సిన అవసరముందా? కార్యం కంటే దర్శనం మెరుగైందా?". రెండు: మనం ఒక వ్యక్తి ముందు తల దించినా లేదా చేతులు కట్టుకొని ఉన్నా, అతడు తిరిగి జవాబిస్తాడు. కానీ విగ్రహం అలా చెయ్యదు. అలాంటప్పుడు, మనం ఈ పని చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? ఉత్తరాలకు సమాధానం ఇవ్వని వ్యక్తికి ఉత్తరాలు రాయడం వల్ల ప్రయోజనం ఏమిటి?". మూడు: "హిందువులు ఆరాధించే ఓ వ్యక్తి తన జీవిత కాలంలో కొన్ని తప్పులు చేసి ఉండి ఉండవచ్చు. ఆ తప్పుల్ని అనుకరించడం ఆరాధకునికి ప్రమాదం కాదా? అతడు ఆ చిత్రాన్ని పూజిస్తే ఆ తప్పులను అనుకరించడా?"

తనలో ఉండాల్సిన రాముడ్ని విగ్రహంలో ఉండాలని కోరుకోవడం దురదృష్టకరమని గాంధీ అభిప్రాయపడ్డాడు. అయినా రాముడిని దేవాలయంలో చూసే "సామాన్యమైన విశ్వాసానికి" మాత్రం గాంధీ భంగం కలిగించడు. గాంధీ ప్రతిస్పందన ఇలా ఉంది: "రామచంద్రుని విగ్రహాన్ని పూజించడానికి ఏ హిందువూ కూడా దేవాలయానికి వెళ్ళవలసిన అవసరం లేదు. అయితే ఇది ఆలయంలో రాముని విగ్రహాన్ని చూడకుండా తన రాముడ్ని దర్శించుకోలేని వ్యక్తి కోసమే. ఇది దురదష్టం కావచ్చు, అతని రాముడు ఎక్కడా లేని విధంగా ఆ ఆలయంలోనే ఉంటాడనేది వాస్తవం. నేను ఆ సామాన్యమైన విశ్వాసానికి భంగం కలిగించను."

అయితే కార్యం లేదా చర్య, దర్శనం కంటే చాలా ముఖ్యమైనది. మౌనంగా చేసే పూజ దేవునికి ఉత్తరం వంటిది. దేవుడు దేవాలయంలో మాత్రమే ఉండడు. ఆయన ఆలయం, మసీదు, చర్చ్‌ల మధ్య ఎలాంటి భేదాన్ని చూపించలేదని గాంధీ పేర్కొన్నాడు.

మూడవ ప్రశ్నపై ఆయన ఇలా రాశాడు: "నా హేతుబద్ధత, హృదయం చాలా కాలం కిందే దేవుని అత్యున్నతమైన లక్షణాన్ని, పేరును 'సత్యం' అని నిరూపించినప్పటికీ, నేను సత్యాన్ని రాముని పేరుతో గుర్తిస్తాను. నా విచారణ జరిగే చీకటి సమయంలో ఆ ఒక్క పేరే నన్ను రక్షించింది, ఇప్పటికీ రక్షిస్తూనే ఉంది." గాంధీ అన్ని ప్రసంగాలు, వ్యాసాలు, ఉత్తరాలలో రాముడు, రామ నామం, తులసీదాస్ రామచరితమానస్ (రామాయణం)లు వందల సార్లు ఉదహరించబడి, వ్యాఖ్యానించబడినాయి.

గాంధీ రాముడు

గాంధీ రాముడు ఎవరు? ఆయన ఒక హిందూ దేవుడా? ఆయన దీనిపై అనేకసార్లు స్పష్టత ఇచ్చాడు. 1946 ఏప్రిల్ 4న ఢిల్లీ లోని బిర్లా హౌస్‌లో తన ప్రార్థనా సమావేశంలో గాంధీ ఈ విధంగా మాట్లాడారు: "రాముడు లేదా రామ నామ జపం హిందువులకు మాత్రమే ఉద్దేశించినదని ఎవరైనా అంటే నాలో నేను నవ్వుకుంటాను. అలాంటప్పుడు ముస్లింలు దానిలో ఎలా పాల్గొంటారు? ముస్లింలకు ఒక దేవుడు, హిందువులకు, పార్శీలకు, క్రైస్తవులకు వేరొక దేవుడు ఉంటాడా? లేదు, సర్వశక్తియుతుడు, సర్వవ్యాపియైన దేవుడు ఒక్కడే ఉంటాడు. ఆయనకు రకరకాల పేర్లున్నాయి. మనకు బాగా తెలిసిన పేరుతో మనం ఆయనను గుర్తుంచుకుంటాం. నా రాముడు, మన ప్రార్థనల రాముడు అంటే అయోధ్య రాజు దశరథుని కుమారుడైన చారిత్రక రాముడు కాదు. అతడు శాశ్వతమైన వాడు, ఇంతవరకు పుట్టనివాడు, రెండవవాడు లేనివాడు. నేను అతనిని మాత్రమే ప్రార్థిస్తాను, అతని సహాయాన్ని మాత్రమే నేను కోరతాను, మీరు కూడా అలానే చెయ్యాలి. ఆయన అందరికీ సమానంగా చెందినవాడు. అందువలన, ఒక ముస్లిం లేదా ఎవరైనా అతని పేరు తీసుకోవడానికి ఎందుకు ఆక్షేపిస్తున్నారో నాకెలాంటి కారణం కనిపించడం లేదు. అయితే దేవుడిని రామ నామంగా గుర్తించేందుకు ఆయన కట్టుబడి లేడు. శబ్ద సామరస్యానికి హాని చేయకుండా ఉండడానికి అతడు తనలో తాను అల్లా లేదా ఖుదా అని ఉచ్చరించవచ్చు.

అన్ని మతాలకు సంబంధించిన ప్రజలు నివసిస్తున్న, ఒక శతాబ్దానికి పైగా హిందూ ముస్లిం ఘర్షణలు ఉన్న భారతదేశంలో రాముడిని ఒక ఆదర్శవంతమైన వ్యక్తిగా, అన్ని సమస్యలకు రామనామమే పరిష్కారమనే దానిని సమర్థించడంలో ఉన్న లోతైన, తీవ్రమైన చిక్కులు గాంధీకి తెలుసు. దురుద్దేశంతోనే బ్రిటీష్ వారు భేదాభిప్రాయాలను సృష్టించి చీలికల్ని తీవ్రం చేశారు. దాని కారణంగా ఆయన ఎప్పుడూ కూడా దేవాలయాలను, మసీదులను, చర్చ్ లను సందర్శించకుండా చాలా జాగ్రత్త వహించాడు. అయితే ఆయన పుట్టిన హిందూ మతానికి సంబంధించిన, హిందూ సాంప్రదాయాల చిహ్నాలను మాత్రం ఉపయోగించాడు.

భోపాల్‌లో 1929లో జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ఇలా చెప్పాడు: "నేను రామ రాజ్యం అనే పదాన్ని ఉపయోగించడంతో నన్ను అపార్థం చేసుకున్నందుకు నేను నా ముస్లిం మిత్రులకు ఒక హెచ్చరిక చేస్తున్నాను. రామ రాజ్యం అంటే నా ఉద్దేశ్యంలో హిందూ రాజ్యం అని కాదు. నా ఉద్దేశ్యంలో రామ రాజ్యం అంటే దైవ రాజ్యం, దేవుని సామ్రాజ్యం. నా దృష్టిలో రాముడు, రహీం ఒకే దేవుని కింద లెక్క. సత్యం, ధర్మం అనే ఏకైక దేవుడు తప్ప మరే ఇతర దేవుడ్ని నేను గుర్తించను." ఇది రాజకీయాల్లో, ప్రజా జీవితంలో గాంధీ మతం. గాంధీ తరువాత ఇలా రాశాడు: "నా ఊహలో ఉన్న రాముడు ఈ భూమి మీద జీవించాడో లేదో. రామ రాజ్యం యొక్క ప్రాచీనమైన ఆదర్శం మాత్రం ఎలాంటి సందేహం లేకుండా నిజమైన ప్రజాస్వామ్యంలో ఒకటి. దీనిలో చాలా పేదవాడైన పౌరుడు విస్తృతమైన, ఖరీదైన ప్రక్రియలు లేకుండా న్యాయాన్ని కచ్చితంగా పొందగలడు. ఆఖరికి కుక్కకు కూడా రామ రాజ్యంలో న్యాయం జరిగినట్లు కవి వర్ణించాడు."

నేటి పరిస్థితి

నేడున్న పరిస్థితుల్లో గాంధీ రాముడు, రామ నామం, రామ రాజ్యంను నమోదు చేయడం చాలా ముఖ్యం. మత రాజకీయాకరణ అనేది, గాంధీ దేనినైతే సమర్థించాడో, దేనికోసం నిలబడ్డాడో దానికి వ్యతిరేకం. ఇది దేశానికి అంత మంచిది కాదు. భారతదేశం బహుళ మతాలు, బహుళ సంస్కృతులు ఉన్న సమాజం. నేటి ప్రధానమంత్రికి తన మతంపై, విశ్వాసం, అంకితభావం ఉన్నప్పటికీ ఒకే మతం పట్ల పక్షపాతాన్ని ప్రదర్శించడం అనేది ఆరోగ్యకరమైన సంకేతాలను ఇవ్వదు.

('ద హిందూ' సౌజన్యంతో)

చండీగఢ్ మేయర్ ఎన్నిక - బిజెపి అక్రమాలు

విశ్లేషణ

డా॥ బి.గంగారావు

చండీగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలో రాజ్యాంగ నిబంధనలకు, చట్టాలకు పాతరేసిన బిజెపి తీవ్ర అక్రమాలు, మోసాలకు తెగబడింది. ఏకంగా బ్యాలెట్ పత్రాలనే ట్యాంపరింగ్ చేసి దొడ్డి దారిన తన అభ్యర్థిని మేయర్ పీఠమెక్కించింది. ఈ అప్రజాస్వామిక ఘాతుకంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పందించి, సంచలనాత్మక తీర్పును వెలువరించింది. అక్రమంగా మేయర్ పదవినెక్కిన బిజెపి నేత మనోజ్ సోంకార్ ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పింది. అంతేగాక తన అసాధారణ అధికారాన్ని వినియోగించి ఆమ్ ఆద్మీ-కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థి కుల్దీప్ కుమార్‌ను మేయర్‌గా ఎన్నికైనట్లు ప్రకటించింది. దీంతో బిజెపి ఖంగుతింది. ఓ వైపు దేశవ్యాప్తంగా ఈ తీర్పు పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమౌతుండగా, రెండోవైపు ఈ ఎన్నికలో బిజెపి అక్రమాలు త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు, దేశ ప్రజాస్వామ్యానికి పెను సవాళ్లు విసురుతున్నాయి.

చండీగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలో రాజ్యాంగ నిబంధనలకు, చట్టాలకు పాతరేసిన బిజెపి తీవ్ర అక్రమాలు, మోసాలకు తెగబడింది. ఏకంగా బ్యాలెట్ పత్రాలనే ట్యాంపరింగ్ చేసి దొడ్డి దారిన తన అభ్యర్థిని మేయర్ పీఠమెక్కించింది. ఈ అప్రజాస్వామిక ఘాతుకంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పందించి, సంచలనాత్మక తీర్పును వెలువరించింది. అక్రమంగా మేయర్ పదవినెక్కిన బిజెపి నేత మనోజ్ సోంకార్ ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పింది. అంతేగాక తన అసాధారణ అధికారాన్ని వినియోగించి ఆమ్ ఆద్మీ-కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థి కుల్దీప్ కుమార్‌ను మేయర్‌గా ఎన్నికైనట్లు ప్రకటించింది. దీంతో బిజెపి ఖంగుతింది. ఓ వైపు దేశవ్యాప్తంగా ఈ తీర్పు పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమౌతుండగా, రెండోవైపు ఈ ఎన్నికలో బిజెపి అక్రమాలు త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు, దేశ ప్రజాస్వామ్యానికి పెను సవాళ్లు విసురుతున్నాయి.

వాస్తవానికి జనవరి 18న మేయర్ ఎన్నిక జరగాలి. రిటర్నింగ్ అధికారికి ఆరోగ్యం బాలేదనే కథ అల్లి ఫిబ్రవరి 6వ తేదీకి ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు చండీగఢ్ టెరిటరీ అడ్మినిస్ట్రేషన్ ప్రకటించింది. ఆప్, కాంగ్రెస్ కౌన్సిలర్లను కొనుగోలు చేసే ప్రయత్నాలు విఫలమవడంతో బిజెపి ఎన్నిక వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో ఆప్ హైకోర్టును ఆశ్రయించగా జనవరి మేయర్ ఎన్నిక 30న జరపాలని అలాగే ఎన్నిక, కౌంటింగ్ ప్రక్రియను సిసిటివి కెమెరాలు రికార్డు చేయాలని ఆదేశించింది. జనవరి 30వ తేదీన చండీగఢ్ మేయర్ ఎన్నిక జరిగింది. మేయర్‌ను, సీనియర్ డిప్యూటీ మేయర్, డిప్యూటీ మేయర్‌లను పరోక్ష పద్ధతిలో ఎన్నుకోవాల్సి ఉంటుంది. మొత్తం 35 మంది కౌన్సిలర్లతో పాటు బిజెపి కి చెందిన చండీగఢ్ ఎం.పి కూడా ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీకి 13, బిజెపి కి 14, కాంగ్రెస్‌కి 7, అకాలీదళ్‌కు ఒకరు చొప్పున కౌన్సిలర్లు ఉన్నారు. బిజెపి కి 14 మంది కౌన్సిలర్లు, చండీగఢ్ ఎంపి, మద్దతు ఇస్తున్న అకాలీదళ్ కౌన్సిలర్‌తో కలిపి మొత్తం 16 మంది మద్దతు ఉండగా, ఆమ్ ఆద్మీ - కాంగ్రెస్ కూటమికి 20 మంది వున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అనిల్ మాసీని నియమించారు. ఈయన బిజెపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు నామినేట్ చేయబడిన కౌన్సిలర్. వాస్తవానికి ప్రభుత్వ ఉన్నతాధికారిని రిటర్నింగ్ అధికారిగా నియమించాలి. ఈ నిబంధనను కూడా బిజెపి తుంగలో తొక్కింది. పార్టీ నాయకుడినే రిటర్నింగ్ అధికారిగా నియమించింది.

బలం లేకపోయినా తప్పుడు పద్ధతులకు పాల్పడైనా గెలవాలని బిజెపి ముందుగా వ్యూహం పన్నింది. మనోజ్ సోంకార్‌ను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టింది. ఆమ్ ఆద్మీ - కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థిగా కుల్దీప్ కుమార్ ఉన్నారు. 36 మంది ఓటు వినియోగించుకున్నారు. బిజెపి కి 16, ఆమ్ ఆద్మీ - కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థికి 12 ఓట్లు వచ్చినట్లు, మిగిలిన 8 ఓట్లు చెల్లనివిగా చెప్పి బిజెపి కి చెందిన మనోజ్ సోంకర్‌ను మేయర్ అభ్యర్థిగా గెలిచినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. బ్యాలెట్ పత్రాల ట్యాంపరింగ్ జరిగిందని ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. సీనియర్ డిప్యూటీ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికను బహిష్కరించారు.

కౌంటింగ్‌లో రిటర్నింగ్ అధికారిగా ఉన్న బిజెపి నాయకుడు ఆమ్ ఆద్మీ - కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థికి అనుకూలంగా పడిన 8 బ్యాలెట్లు చెల్లకుండా వాటి మీద ఇంటు (X) మార్క్ పెట్టాడు. రిటర్నింగ్ అధికారి బ్యాలెట్ పేపర్ల ట్యాంపరింగ్‌కు పాల్పడుతున్న దృశ్యాలు సిసిటివి కెమేరాల్లో రికార్డ్ అయ్యాయి. అందు కుగాను మున్సిపల్ అధికారులనూ లోబర్చుకున్నారు. ఈ అక్రమాలకు సంబంధించి ఆమ్ ఆద్మీ పంజాబ్-హరియాణా రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టులో ఛాలెంజ్ చేసింది. ఎన్నికపై స్టే కోరింది. స్టే నిరాకరించి మూడు వారాల్లో సమాధానం ఇవ్వాలని హైకోర్టు ప్రతివాదులకు నోటీస్‌లు ఇచ్చింది. అంతేగాక బ్యాలెట్ పత్రాలను హైకోర్టు రిజిస్ట్రార్ స్వాధీనం చేసుకొని భద్రపరచాలని ఆదేశించింది.

హైకోర్టులో స్టే రాకపోవడంతో ఆప్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టు అత్యవసర కేసుగా దీనిని పరిగణించి వెంటనే విచారణ ప్రారంభించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జెబి పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం మేయర్ ఎన్నిక కౌంటింగ్ వీడియో ను కోర్టులోనే అందరి సమక్షంలో ప్రదర్శించింది. కౌంటింగ్ సందర్భం గా రిటర్నింగ్ అధికారి బ్యాలెట్ పేపర్‌లు ట్యాంపరింగ్‌కు పాల్పడుతున్న దృశ్యాలు చూసి తీవ్ర ఆందోళనకు గురైంది. ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఘాటుగా స్పందిం చింది. రిటర్నింగ్ అధికారిని బోనులో నిలబెట్టింది. తీవ్ర అక్రమాలకు, కోర్టులో సైతం అబద్ధాలకు పాల్పడిన నిన్నెందు కు ప్రాసిక్యూట్ చేయకూడదని ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే రిటర్నింగ్ అధికారిపై కేసు నమోదు చేసి ప్రాసిక్యూట్ నోటీసు ఇవ్వాలని కోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

రిటర్నింగ్ అధికారిపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించడంతో తీర్పుకు రెండు రోజులు ముందుగా మనోజ్ సోంకర్‌తో రాజీనామా చేయించింది బిజెపి. మేయర్ ఎన్నికను రద్దు చేసి కొత్తగా ఎన్నిక జరపాలని సుప్రీంకోర్టు తీర్పిస్తుందని బిజెపి అగ్ర నాయకత్వం భావించింది. వెంటనే తిరిగి ఎన్నిక పెడితే గెలవటానికిగాను అవినీతి పద్ధతులకు తెర లేపింది. కోట్ల రూపాయలు ఎరేసి ముగ్గురు ఆప్ కౌన్సిలర్లను కొనేసింది. కానీ కేసు మరో మలుపు తిరిగింది.

ఈ కేసులో ముఖ్యమైన అంశమేమంటే రాజ్యాంగంలోని సెక్షన్ 142 ద్వారా తనకు సంక్రమించిన అసాధారణ అధికారాన్ని సుప్రీంకోర్టు ఉపయోగించింది. మళ్లీ ఎన్నిక నిర్వహించకుండా ఆప్ అభ్యర్థిని మేయర్‌గా ప్రకటించింది. దీంతో బిజెపి కుట్రలతో నిండిన మార్గాలన్నీ మూసుకుపోయాయి. ముగ్గురు ఆప్ కౌన్సిలర్లను కొనుగోలు చేసి ఎట్లాగైనా మేయర్ పీఠాన్ని చేజిక్కించుకోవాలనే అధికార దాహం పటాపంచలయ్యింది.

చండీగఢ్ మేయర్ ఎన్నికకు ఎంతో రాజకీయ ప్రాముఖ్యత ఉంది. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ని ఓడించేందుకుగాను దేశంలోని ప్రతిపక్ష పార్టీలు 'ఇండియా' బ్లాక్‌గా ఏర్పడిన నేపథ్యంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ మేయర్ ఎన్నికల్లో తొలిసారిగా ఆప్-కాంగ్రెస్ ఒక్కటై 'ఇండియా' బ్లాక్‌గా మేయర్ అభ్యర్థిని నిలబెట్టాయి. ఈ కూటమి గెలిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికలపై దీని ప్రభావం పడుతుందని బిజెపి భయపడింది. అందుకే ఈ దారుణానికి ఒడిగట్టింది. ఇన్ని జిమ్మిక్కుల అనంతరం...రిటర్నింగ్ అధికారి బిజెపి అభ్యర్థిని మేయర్‌గా ప్రకటించిన వెంటనే... అంక గణాంకాలు, కెమిస్ట్రీలు ఏవీ కూడా బిజెపి గెలుపును ఆపలేవనిబిజెపి అధ్యక్షుడు జె.డి.నడ్డా నిస్సిగ్గుగా ప్రకటించారు. గతేడాది ఢిల్లీ మున్సిపల్ మేయర్ ఎన్నికల్లో కూడా బిజెపి అనేక అక్రమాలకు పాల్పడింది. 250 స్థానాలున్న కార్పొరేషన్‌లో ఆప్ 134 వార్డులలో గెలుపొందింది. బిజెపి కేవలం 104, కాంగ్రెస్ 9 స్థానాల్లో గెలుపొందాయి. ఆప్ అభ్యర్థి మేయర్‌గా గెలుపొందటానికి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ అనేక నెలల పాటు మేయర్ ఎన్నిక జరగనీయకుండా ఘర్షణలకు దిగింది. వందల కోట్ల రూపాయలతో ఆప్ కార్పొరేటర్లను కొనుగోలు చేయటానికి ప్రయత్నించింది. లెఫ్టినెంట్ గవర్నర్‌ను ఉపయోగించింది. నిబంధనలకు విరుద్ధంగా 10 మంది బిజెపి నాయకులను కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేసి వారికి కూడా మేయర్ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారు. 3 సార్లు ఎన్నిక వాయిదా పడింది. చివరికి ఆప్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నామినేటెడ్ సభ్యులకు మేయర్ ఎన్నికలో ఓటు అర్హత లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. దీంతో బిజెపి తోక ముడిచింది.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలవటం సాధ్యం కాదనీ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎలాగైనా చేజిక్కించుకొని ఆప్‌ను ఇబ్బందులు పెట్టాలనే కుట్ర పన్నింది. ఢిల్లీ మొత్తం మూడు మున్సిపల్ కార్పొరేషన్లుగా వుండేది. మూడింటిని కలిపి ఒకే కార్పొరేషన్‌గా బిజెపి చేసింది. అయినా దాని కుట్రలు ఫలించలేదు!

/ వ్యాసకర్త సెల్ : 9490098792 /

వ్యాఖ్య

కార్యాచరణ కొరవడిన మ్యూనిచ్ సభ

తోడేళ్లు-గొర్రెలను ఒక దగ్గర చేర్చి భద్రత గురించి చర్చ పెడితే ఏం జరుగుతుంది? గొర్రెలను తినేందుకే తాము పుట్టామని తోడేళ్లు, వాటి నుంచి రక్షణ కోసమే తాము ఇక్కడకు వచ్చినట్లు గొర్రెలు చెబుతాయి. ఏకీభావం కుదిరేదేనా? ఫిబ్రవరి 16-18 తేదీలలో అలాంటి ప్రహసనమే అరవయ్యవ మ్యూనిచ్ భద్రతా మహాసభలో జరిగింది. ప్రతి ఏటా జర్మనీలో ఒక స్వచ్ఛంద సంస్థ నిర్వహించే ఈ సమావేశాలలో అనేక దేశాలకు చెందిన వివిధ రంగాల నిపుణులు, రాజకీయవేత్తలు, అధికారంలో ఉన్న వారు పాల్గొంటారు. ఈ సమావేశాల తీరు తెన్నులు చూసిన వారు మ్యూనిచ్ నిబంధన అని సరదాగా ఒక అంశాన్ని చెప్పారు. అదేమంటే భాగస్వామిగా మారు, అందరితో సంభాషించు. అంతేగాని ఉద్బోధలు చేయకు, ఎవరినీ అలక్ష్యం చేయకు. తాజా సమావేశాల తీరు అలాగే ఉంది. ప్రపంచం నలుమూలలా భద్రతకు ముప్పు తెస్తున్న అమెరికా మొదలు తాజాగా దాని దుర్మార్గానికి, అసలు ఉనికికే ముప్పు పొంచి ఉన్న పాలస్తీనా ప్రతినిధుల వరకు ఈ సమావేశాల్లో భద్రత గురించి మాట్లాడారు. కొందరు ఉపన్యాసాలు చెబితే మరికొందరు ఆవేదన వెలిబుచ్చారు. అమెరికా తరఫున ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌ను గానీ ప్రపంచ వ్యవహారాల్లో నాయకత్వ పాత్రను గాని వదులుకోబోమని సెలవిచ్చింది. పశ్చిమ దేశాల చేతిలో కీలుబొమ్మగా మారి రష్యా ఉనికికే ముప్పు తెచ్చేందుకు పూనుకున్న జెలన్‌స్కీ, అతగాడికి అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్న దేశాల ప్రతినిధులందరూ మ్యూనిచ్ సమావేశాల్లో కొలువు తీరి సానుభూతి ఒలకపోశారు. తమకు ప్రపంచమంతా ఆయుధాలు, అన్ని రకాల సాయం చేయాలని జెలెన్‌స్కీ ప్రసంగాలు చేశాడు. ఉక్రెయిన్ మిలిటరీ దగ్గర మందుగుండు సామగ్రి నిండుకుందని, రష్యా మరికొన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకోనుందని చెప్పటం తప్ప రెండు దేశాల మధ్య వివాదాన్ని పరిష్కరించాలని చెప్పిన వారు లేరు. తాము తటస్థులమని, స్వచ్ఛంద సంస్థ అని చెప్పుకుంటున్న ఈ సమావేశాల నిర్వాహకులు రష్యా, ఇరాన్‌లను అసలు ఆహ్వానించనేలేదు. ఏమిటంటే ఆ దేశాలకు ప్రపంచ భద్రత గురించి పట్టదు, శ్రద్ధ లేదు, అర్థవంతమైన చర్చల మీద ఆసక్తి లేదు అని సాకులు చెబుతున్నారు. భద్రతా మండలిలో ఇజ్రాయిల్ దుర్మార్గాలను సమర్థిస్తూ వీటోలు చేస్తున్న అమెరికాకు పట్టిందా? అసలు ఆ దేశాల వారేం చెబుతున్నారో వినాల్సిన అవసరం లేదా? ఈ వివక్షలోనే నిర్వాహకుల మొగ్గు ఎటువైపు ఉందో, వారిని తెర వెనుక నుంచి ఆడిస్తున్నది ఎవరో స్పష్టం అవుతోంది.

ప్రస్తుతం రష్యా జరుపుతున్న సైనిక చర్యతో ఉక్రెయిన్‌లో జనం ఇబ్బందులు పడుతున్నమాట వాస్తవం, వారికి శాంతి కావాలి. అక్కడి జనాల మీదే కాదు, దాని ప్రభావం ఏదో విధంగా ప్రపంచం మొత్తం మీద పడుతోంది. పశ్చిమ దేశాలు ఇచ్చిన ఆయుధాలు, డబ్బుతో రష్యా సేనల మీద జెలెన్‌స్కీ సేనలు పోరుతున్నాయి. గాజాలో జరుగుతున్న మారణకాండ, పాలస్తీనియన్లను పూర్తిగా అంతం చేసే దిశగా సాగుతున్న ఇజ్రాయిల్ దుర్మార్గం, దానికి మద్దతు ఇస్తున్న పశ్చిమ దేశాల గురించి ఎవరూ పట్టించుకోలేదు. భద్రత ఉక్రెనియన్లతో పాటు పాలస్తీనా వారికి కూడా కావాలి కదా? ఎందుకీ వివక్ష? తనకు తలపెట్టిన ముప్పును తప్పించే చర్యలు తీసుకున్న మరుక్షణమే దాడులను నిలిపివేస్తామని రష్యా ఇప్పటికి ఎన్నోసార్లు ప్రకటించింది. అలాంటి మాట ఇజ్రాయిల్ వైపు నుంచి రాదేం. తమ దేశం మీద దాడులు చేసిన హమాస్ సాయుధులను అంతం చేసే పేరుతో అన్నెం పున్నెం ఎరుగని నిరాయుధులైన మహిళలు, పిల్లలను చంపివేస్తున్నారు, మొత్తం నివాసాలను నేలమట్టం చేస్తున్నారు, జనాల్ని అటూ ఇటూ తరుముతూ ఆకలి, రోగాలతో మాడ్చి చంపుతున్నారు. తాను ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును వ్యతిరేకిస్తాను అదే సమయంలో గాజాల్లో జరుపుతున్న దాడులను సమర్థిస్తాను అని ఇజ్రాయిల్ నుంచి వచ్చిన ప్రతినిధి చెబితే తప్పన్నవారు ఒక్కరూ లేరు. ఒక్క గాజానే కాదు, సూడాన్ తదితర ప్రాంతాల్లో తలెత్తిన ఏ సంక్షోభమూ ఈ సమావేశాల్లో చర్చకే రాలేదు. వచ్చామా, తిన్నామా, తాగామా ముందే నిర్ణయించుకున్న ప్రకారం కొందరి మీద రాళ్లేశామా అన్నట్లుగా వచ్చిన వారి తీరు ఉంది అమెరికా, ఇతర సామ్రాజ్యవాద దేశాల దుష్ట క్రీడలతో ప్రపంచంలో రోజూ ఏదో ఒక మూల అశాంతి, అభద్రత తలెత్తుతూనే ఉంది. రోజు రోజుకూ మరింత ప్రమాదకరంగా మారుతోంది. ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. నిజంగా ప్రపంచ భద్రతను కోరుకుంటున్న దేశాల ప్రతినిధులు కూడా ఈ సమావేశాల్లో పాల్గొన్నప్పటికీ మొత్తం మీద ధోరణిని వర్ణిస్తూ ఇది వరుస తప్పిన ప్రపంచ సమావేశం అన్న ఒకరి వ్యాఖ్య ఎంతో సముచితంగా ఉంది.

– ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

మోడీ నియంత

- 'పుల్వామా'పై ప్రశ్నించినందుకే దాడులు
- సిబిఐ సోదాలపై సత్యపాల్ మాలిక్

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఇడి), కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) వంటి కేంద్ర ఏజెన్సీలను ప్రత్యర్థి పార్టీలు, తమకు గిట్టనివారిపై ఆయుధాలుగా వాడుకుంటున్నదన్న ఆరోపణలు ఇప్పటికే ఉన్నాయి. ఇప్పుడు ఇదే ఆరోపణను జమ్మూకాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ వినిపిస్తున్నారు. దక్షిణ ఢిల్లీలోని తన నివాసంలో సిబిఐ దాడులు చేసిన విషయం విదితమే. ఈ సోదాలపై ఆయన స్పందించారు. ప్రధాని మోడీ ఒక నియంత అనీ, పుల్వామా దుర్ఘటనపై ప్రశ్నించినందుకే తనపై మోడీ సర్కారు ఇలా సోదాలు చేయిస్తున్నదని సత్యపాల్ మాలిక్ ఆరోపించారు. సత్యపాల్ మాలిక్ ఈ ఒక్క విషయంపైనే కాకుండా పలు అంశాల్లో మోడీ సర్కారును విమర్శించాడు. మోడీ సర్కారుపై సత్యపాల్ మాలిక్ తాజాగా చేసిన ఆరోపణలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. నిన్నటి సీబీఐ దాడి తర్వాత మాలిక్ మోడీని నియంతగా అభివర్ణించారు. 'ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయటం ద్వారా నియంత నన్ను భయపెట్టటానికి ప్రయత్నిస్తున్నాడు. నేను రైతు బిడ్డని. నేను భయపడను' అని సత్యపాల్ మాలిక్ అన్నారు. కాశ్మీర్‌లోని చీనాబ్ నదిపై కిరు జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి ఫిబ్రవరి 22న సిబిఐకి చెందిన సుమారు 100 మంది సిబ్బంది సోమ్ విహార్‌లోని మాలిక్ ఇంటికి, 29 ఇతర ప్రాంగణాలకు వెళ్లి దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే.

వారణాసిలో పలు ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ

వారణాసి : ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో రూ.1300 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ప్రారంభించారు. ఇదే నియోజకవర్గం నుంచి పార్లమెంటుకు మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'కుటుంబ వారసత్వం, అవినీతి, బుజ్జగింపు ధోరణులతో ఉత్తరప్రదేశ్ దశాబ్దాలుగా అభివృద్ధిలో వెనుకబడి వుంది' అని ఆరోపించారు. గత పదేళ్లలో తమ హయాంలోనే మెరుగైన అభివృద్ధి సాధించిందని గొప్పలు చెప్పారు. స్థానిక చేతివృత్తుల కళాకారులకు తాను 'ప్రచారకర్త' గా వ్యవహరిస్తానని తెలిపారు. వారణాసిలో యువత మత్తులో జోగుతోందని ఇటీవల రాహుల్ చేసిన విమర్శలను ఆయన పరోక్షంగా తప్పుబట్టారు. రాహుల్ వ్యాఖ్యలకు నేరుగా సమాధానమి వ్వకుండా..'తెలివిలేనివారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారు' అని మోడీ పేర్కొన్నారు.

చంద్రుడిపై దిగిన ప్రైవేట్ ల్యాండర్

కేప్ కేన్వరాల్ : అమెరికాకు చెందిన ఇంటూటివ్ మెషిన్స్ సంస్థ పంపిన ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై విజయవంతంగా దిగింది. ఒక ప్రయివేటు కంపెనీ చంద్రుడిపైకి ల్యాండర్ పంపడం ఇదే తొలిసారి. గురువారం జాబిల్లి ఉపరితలంపై ల్యాండర్ దిగిందని, అయితే సంకేతాలు బలహీనంగా వస్తున్నాయని ఇంటూటివ్ సంస్థ తెలిపింది. అపోలో మిషన్ తర్వాత గత 52 ఏళ్ళ కాలంలో అమెరికా చంద్రునిపైకి పంపిన తొలి ల్యాండర్ ఇదే కావడం విశేషం. చంద్రుని ఉపరితలంపై ల్యాండర్ కచ్చితంగా ఎక్కడ దిగింది, దాని స్థితిగతులు ఏంటి అనే విషయాలను మాత్రం కంపెనీ వెల్లడించలేదు.

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF FINANCE

హెడ్ ఆఫీసు : 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎమ్.జి.రోడ్డు, విజయవాడ-520 010. ఫోన్ నెం.0866-2474644.

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2)

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు/హామీదారులు **1. మెసెర్స్.కీర్తి ఫైనాన్స్, దీని ప్రొప్రైటర్. వై.విజయ చంద్రబాబు ద్వారా ప్రాతినిధ్యం, 2. శ్రీ.వై.విజయ చంద్రబాబు, 3. శ్రీమతి. ఏలూరి సావిత్రి, 4. శ్రీమతి. గుర్రం ఉమా మహేశ్వరిదేవి,** మీ స్థిరాస్తులను తాకట్టుపెట్టుట ద్వారా ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి రుణాలు పొందియున్నారు మరియు వాటిని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు. మీ డిఫాల్టి అయిన కారణంగా మీ రుణాలు **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ద్వారా నాన్ పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారి ద్వారా నోటీసులు జారీ చేయబడ్డాయి. కాని ఆర్-4 నోటీసు, సర్వ్ చేయబడలేదు మరియు ఈ పబ్లిక్ నోటసు మార్గం ద్వారా మరోసారి వారికి తెలియజేయడమైనది.

రుణగ్రహీతలు/హామీదారుల పేరు : 1. మెసెర్స్. కీర్తి ఫైనాన్స్, దీని ప్రొప్రైటర్. వై.విజయ చంద్రబాబు, తండ్రి. వెంకట రత్నం ద్వారా ప్రాతినిధ్యం, డో.నం.26-3-36, మదునూరివారి వీధి, గాంధీనగర్, విజయవాడ-520003. **2. వై.విజయ చంద్రబాబు, తండ్రి. వెంకట రత్నం, 3. శ్రీమతి. ఏలూరి సావిత్రి, భర్త. వై.విజయ చంద్రబాబు, ఇరువురి నివాసం :** డో.నం.21-10/3-77ఎ/1, శ్రీ నగర్, 3వ లైన్, సత్యనారాయణపురం, విజయవాడ-520011. **4. శ్రీమతి. గుర్రం ఉమా మహేశ్వరి దేవి, భర్త. వెంకటేశ్వరరావు,** డో.నం.21-10/3-73ఎ, శ్రీ నగర్, 3వ లైన్, సత్యనారాయణపురం, విజయవాడ-520011.

బకాయి మొత్తం : (14.02.2024 నాటికి) : రూ.1,70,12,513/- (ఒక కోటీ డెభై లక్షల పన్నెండు వేల ఐదు వందల పదమూడు రూపాయలు మాత్రమే)

వైడ్ లోన్ ఎకౌంట్ నం.: **LSVIJ02317-180129017**

నోటీసు తేది : 14.02.2024	ఎన్‌పిఎ తేది : 18.07.2022

అమలు చేయబడిన సెక్యూర్డ్ అసెట్ చిరునామా/ ఆస్తి వివరాలు :

అంశం నం.1 : కృష్ణాజిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రీ పరిధి చందర్లపాడు మండలం, గుడిమెట్ల గ్రామం వద్ద ఉన్న ఆస్తి ఆర్.ఎస్.నం.179/2, తో విస్తీర్ణం ఎసి. 06.00 సెంట్లు. బయట ఎసి. 23.86 సెంట్లు. ఉన్న **హద్దులు : తూర్పు** : గుర్రం ఉమామహేశ్వరి దేవి ఆస్తి, **దక్షిణం :** గుడారు గురవయ్య మరియు ఇతరుల ఆస్తి, **పడమర :** దుపాటి సత్యవతి ఆస్తి, **ఉత్తరం :** డొంక.

అంశం నం.2 : కృష్ణాజిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రీ పరిధిలోని చందర్లపాడు మండలం, గుడిమెట్ల గ్రామం వద్ద ఉన్న ఆస్తి ఆర్.ఎస్. 179/2లో విస్తీర్ణం ఎసి. 05.43 సెంట్లు. బయట ఎసి. 23.86 సెంట్లు. ఉన్న **హద్దులు : తూర్పు :** డొంక, **దక్షిణం :** సీలం వెంకటేశ్వర్లు ఆస్తి, **పడమర :**ఏలూరి సావిత్రి ఆస్తి, **ఉత్తరం :** డొంక.

నోటీసు సర్వీసు ప్రత్యమ్నాయం కొరకు ముందడగు వేయడమైనది. పై రుణగ్రహీత/లు మరియు వారి హామీదారులు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోపట బకాయిలు చెల్లించవలసిందిగా కోరుతున్నాము విఫలమైతే, తదుపరిగా మందడగు వేయడం జరుగుతుంది.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

తేది: 23.02.2024, ప్రదేశం: విజయవాడ **సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్, విజయవాడ**

స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడంఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN:L65922DL2005PLC136029)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HHLVJW00444635** లో తేదీ **24.11.2023** నాటికి నోటీసులో పేర్కొన్న **రూ. 38,25,212.08 (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల పన్నెండు రూపాయల ఎనిమిది పైసలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **వంతం చక్రవర్తి అలియాస్ క్రవర్తి వంతం ప్రొప్రైటర్ మెసెస్ కాంక్రీట్ మరియు వంతం వంశీ ప్రియ** లను కోరుతూ తేదీ **28.11.2023** నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

రుణగ్రహీత (లు) మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకం చేసిన వ్యక్తి సబ్ కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా దిగువ వివరించిన ఆస్తిని **సింబాలిక్ స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీత (లు) మరియు సాధారణ ప్రజలకు దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. చట్టంలోని సెక్షన్ 13(4) **21.02.2024** నాటి భద్రతా ఆసక్తి (అమలు) రూల్స్, 2002లోని 8వ నిబంధనతో చదవబడింది.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **24.11.2023** నాటికి **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి **రూ. 38,25,212.08 (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల పన్నెండు రూపాయల ఎనిమిది పైసలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ అస్తులని రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

ఆ ఫ్లాట్ నెం.1405, 14వ అంతస్తులో, మంజీర మోనార్చ్ యొక్క విజయ బ్లాక్‌లో, దాదాపు 1250 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక సూపర్ బిల్ట్-అప్ ప్రాంతాన్ని కలిగి ఉంది. చదరపు అడుగులు సబ్ సెల్లార్/ సెల్లార్ ఫ్లోర్‌లో 31 చదరపు అడుగులతో పాటు రెండు కార్ పార్కింగ్ స్థలం. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామం వద్ద సర్వే నెం.399, 399/1లో షెడ్యూల్ -ఐఐ విజయ బ్లాక్‌లో అన్‌వైడెడ్ షేర్ యార్డ్స్. గుంటూరు – 522503 ఆంధ్ర ప్రదేశ్ మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు కలిగి ఉంది:

తూర్పు : వైడ్ కారిడార్ పశ్చిమం : ఆకాశం
ఉత్తరం : ఆకాశం దక్షిణం : కట్ అవుట్/వైడ్ కారిడార్

తేదీ : 21.02.2024 **అధికృత అధికారి**
స్థలం : గుంటూరు **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

టాటా క్యాపిటల్ లిమిటెడ్

TATA

రిజిష్టర్డు ఆఫీసు చిరునామా: టాటా క్యాపిటల్ లిమిటెడ్, 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సుల బిజినెస్ పార్క్, గణపత్రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ ఆఫీసు: టాటా క్యాపిటల్ లిమిటెడ్, 3వ అంతస్తు, పున్నయ్య& వజ్రమ్మ కాంప్లెక్స్, నెం.59-6-17, కంచుకోటవారి వీధి, రామచంద్ర నగర్, పాలిటెక్నిక్ పోస్ట్, విజయవాడ-520008.

స్వాధీనతా ప్రకటన

(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8(1)తో చదవగల అనుబంధం-4 ప్రకారం)

మేము, **టాటా క్యాపిటల్ లిమిటెడ్** (ఇకమీదట "టిసిఎల్-ట్రాన్స్‌ఫెరీగా పేర్కొనబడును), టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఇకమీదట "టిసిఎఫ్ఎస్ఎల్-ట్రాన్స్‌ఫెరర్ పేర్కొనబడును) ద్వారా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, ముంబయి వారిచే జారీచేసిన తేది.24 నవంబర్ 2023 నాటి ఉత్తర్వుల ప్రకారం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట 'చట్టం'గా పేర్కొనబడును)లోని సెక్షన్ 13(4) క్రింద దిగువ నోటీసును మీకు పంపిస్తూ మా రిజిష్టర్డు ఆఫీసు: టాటా క్యాపిటల్ లిమిటెడ్, 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సుల బిజినెస్ పార్క్, గణపత్రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013 వద్ద కలిగియుండి కంపెనీల చట్టం, 2012 ("సదరు స్కీమ్")లోని సెక్షన్ 66తో చదవగల సెక్షన్ 230 నుండి 232 మరియు ఇతర వర్తించు నియమాలక్రింద ట్రాన్స్‌ఫెరర్‌గా **టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** ("టిసిఎఫ్ఎస్ఎల్") మరియు ట్రాన్స్‌ఫెరీగా **టాటా క్యాపిటల్ లిమిటెడ్** ("టిసిఎల్") మధ్య స్కీమ్ ఆఫ్ అరెంజ్‌మెంట్ ఆమోదించబడినది.

ఏదైతే, క్రింది సంతకందారు ది **టాటా క్యాపిటల్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు వడ్డీ, తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులతోపాటుగా నోటీసు పేర్కొన్న మొత్తం **రుణ ఖాతా నెంబరు:** TCFLA0454000010952038లోని **రూ.78,50,468/- (రూపాయలు డెబ్బైఎనిమిది లక్షల యాబైవేల నాలుగువందల అరవైఎనిమిది మాత్రమే)**లను తిరిగిచెల్లించవలసిందిగా **1) శ్రీ.వనమా రామచంద్రరావు, తండ్రి మాధవ రావు,** ఇ.నెం.16-18-41, బూరెలవారి వీధి, పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర, పాత గుంటూరు, గుంటూరు-522003, ఆంధ్రప్రదేశ్. **2) శ్రీమతి గజ లక్ష్మి గ్రంధి, భర్త వనమా రామచంద్రరావు,** ఇ.నెం.16-18-41, బూరెలవారి వీధి, పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర, పాత గుంటూరు, గుంటూరు-522003,ఆంధ్రప్రదేశ్ వారిని కోరుతూ **తేది.8 జులై, 2022 నాటి డిమాండ్ నోటీసు** జారీచేయబడినది.

రుణగ్రహీత, మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటి ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **22 ఫిబ్రవరి, 2024న స్వాధీనంలోకి తీసుకున్నారు**.

ప్రత్యేకించి రుణగ్రహీత, మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **టాటా క్యాపిటల్ లిమిటెడ్** వారికి **21 ఫిబ్రవరి, 2024** నాటికి **రూ.1,03,43,537/-(రూపాయలు ఒకకోటి మూడులక్షల నలభైమూడు వేల ఐదువందల ముప్పైఏడు మాత్రమే)**లను చెల్లింపు తేదినాటికి దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులను చెల్లించుటకులోబడి ఉంటాయి.

(సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధ వహించవలసిందిగా కోరబడుచున్నది.

ఆస్తి యొక్క షెడ్యూలు: బూరెలవారి వీధి, పాత గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సబ్ రిజిస్ట్రీ,
గుంటూరు జిల్లాలోని టిఎస్ నెం.479, బ్లాక్ నెం.4 లోగల 172చ.గ.ల కలిగియున్న ఇంటి నెం.16-18-41గల స్థిరాస్తి యొక్క మొత్తం భాగం మరియు దాని సరిహద్దు: **సరిహద్దులు: తూర్పు:** ఎ కోటి వీరయ్య & ఇతరుల ఆస్తి -71.6 అ.లు, **దక్షిణం:** ఎం వెంకట నరసింహారావు ఆస్తి-27.0 అ.లు, **పడమర:** కె వెంకల్లు ఆస్తి-33.9 అ.లు, **మళ్లీ దక్షిణం:** కె వెంకల్లు ఆస్తి-7.0అ.లు, **మళ్లీ దక్షిణం:** కె వెంకల్లు ఆస్తి-32.0అ.లు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్-21.0అ.లు

ప్రదేశం: గుంటూరు **సం/- (శ్రీ పి.మాధవ్) అధీకృత అధికారి,**
తేది: 22-02-2024 **టాటా క్యాపిటల్ లిమిటెడ్**

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం. 203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: H.No 54-1/2D, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, N.H-5వ రోడ్డు, విజయవాడ-520008 & నందిగామ బ్రాంచ్

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) See rule 8(1)

6	XRESTAI0102 5591/1323033	శ్రీ & శ్రీమతి మునిపల్లి ఆదాము తండ్రి వెంకటేశ్వర్, (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి మునిపల్లి నాగేంద్రం భర్త ఆదాము, (సహ-రుణగ్రహీత) డోర్ నెం:19-121, చర్చి దగ్గర, కొల్లూరు గ్రామం & మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522324. గొరికపూడి బాబూరావు తండ్రి రత్నం (హామీదారు) డోర్ నెం: 17-31, చర్చి దగ్గర, కొల్లూరు గ్రామం & మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522324.	09/11/2022	రూ. 1,26,194/- (లక్షా ఇరవై ఆరు వేల నూట తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)	19/02/2024	డోర్ నెం:19-121, చర్చి దగ్గర, కొల్లూరు గ్రామం & మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522324. వద్ద సర్వే నెం:976-1, సంపూర్ణ ఆస్థి సరిహద్దులు: **పడమర:** కర్ర సంతోషమ్మ గారి ఇల్లు, **తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** మునిపల్లి బాబూరావు గారి ఇల్లు, **ఉత్తరం:** మునిపల్లి మనోషర్ గారి ఇల్లు
7	XRESTAI0107 0009/1396401	శ్రీ & శ్రీమతి కొమ్ము జార్జి తండ్రి దానయ్య, (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి కొమ్ము హేమలత భర్త జార్జి, (సహ-రుణగ్రహీత) డోర్ నెం: 6-12, స్కూల్ దగ్గర, మందూరు గ్రామం, చుండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522313. శ్రీ & శ్రీమతి బిల్లా విజయ్‌కుమార్ తండ్రి లాజరస్ (హామీదారు) డోర్ నెం: 7-43, స్కూల్ దగ్గర, మందూరు గ్రామం, చుండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522313.	09/11/2022	రూ. 1,69,127/- (లక్షా అరవై తొమ్మిది వేల నూట ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)	19/02/2024	డోర్ నెం: 6-12, స్కూల్ దగ్గర, మందూరు గ్రామం, చుండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522313. వద్ద సర్వే నెం. 431-1, సంపూర్ణ ఆస్థి సరిహద్దులు: **ఉత్తరం:** బడుగు పేతురు గారి ఇల్లు, **దక్షిణం:** కనమల చిన్న కాలేబు గారి ఇల్లు, **తూర్పు:** ఇంటి ప్లాట్స్, **పడమర:** దారి మార్గం
8	XRESTAI0101 2946/1306260	శ్రీ & శ్రీమతి మేళం దాసు తండ్రి రామయ్య, (రుణగ్రహీత) శ్రీ & శ్రీమతి మేళం అన్నపూర్ణ భర్త దాసు, (సహ-రుణగ్రహీత) డోర్ నెం: 2-120, చర్చి దగ్గర, తొట్టెంపూడి గ్రామం చుండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522315. కర్లపూడి నరేంద్ర తండ్రి సామేలు (హామీదారు) డోర్ నెం: 9-94/1, చర్చి దగ్గర, తొట్టెంపూడి గ్రామం చుండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522315.	09/11/2022	రూ. 1,61,598/- (లక్షా అరవై ఒక్క వేల ఐదు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే)	20/02/2024	డోర్ నెం:2-120, చర్చి దగ్గర, తొట్టెంపూడి గ్రామం చుండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522315. వద్ద సర్వే నెం.102-2, సంపూర్ణ ఆస్థి సరిహద్దులు: **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** మేళం రామయ్య గారి భూమి, **తూర్పు:** మేళం శేషుబాబు గారి ఇల్లు, **పడమర:** మేళం సుధాకర్ గారి ఇల్లు

స్థలం : గుంటూరు
తేదీ : 24-02-2024

సం /- అధీకృత అధికారి
M/S. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రైతులకు నో.. కార్పొరేట్లకు ఎస్

- అన్నదాతల ఎమ్మెస్పీకి నిధులు లేవు
- బడావ్యాపారులకు మాత్రం భారీ పన్ను తాయిళాలు
- మోడీ సర్కారు తీరుపై రైతుల ఆగ్రహం



న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు రైతుల పట్ల చిన్న చూపు చూస్తున్నదా? వారి ప్రయోజనాలు పట్టటం లేదా? రైతుల ప్రధాన డిమాండ్ అయిన కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ)ను కేంద్రం కావాలనే విస్మరిస్తున్నదా? కార్పొరేట్ల కోసం ఏమైనా చేస్తుందా? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా 'చలో ఢిల్లీ' నిరసన కార్యక్రమంలో రైతన్నలు ఆందోళనలు చేస్తున్నారు. కేంద్రం తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఇక ఎమ్మెస్పీతో పాటు.. 2020-21లో ఏడాదిపాటు జరిగిన ఆందోళనల సందర్భంగా తమపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవటం, రుణమాఫీ, పెన్షన్ వంటివి నిరసన తెలుపుతున్న రైతుల డిమాండ్‌లు. గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో మోడీ ఎమ్మెస్పీకి మద్దతు ఇచ్చారనీ, ఇప్పుడు మాత్రం మొహం చాటేస్తున్నారని అన్నదాతలు అంటున్నారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్‌కు కేంద్రంలోని మోడీ సర్కారు ఇటీవల భారతరత్న ప్రకటించింది. అయితే, రైతుల డిమాండ్‌లను నెరవేర్చటాన్ని విస్మరించడం బాధాకరమనీ, స్వామినాథన్ ఫార్ములా ప్రకారం కనీస మద్దతు ధరను కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో స్వామినాథన్ కమిటీ సిఫారసుల అమలును గట్టిగా సమర్థించిన మోడీ.. ప్రధానమంత్రి అయిన తర్వాత దానిని విస్మరిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా, ఆహారధాన్యాల ఉత్పత్తి ఏడాదికి సంవత్సరం ప్రాతిపదికన పెరుగుతూ, బఫర్ స్టాక్ నిరంతరం ధాన్యాల సరఫరాను పొందుతున్నప్పటికీ, వ్యవసాయ రంగం ఇప్పుడు అస్తిత్వ సంక్షోభం నుంచి బయటపడటానికి చూస్తున్నదని అంటున్నారు.

ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న హామీ ఏమైంది?

2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తామని 2019లో (లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో) మోడీ తీవ్ర ప్రచారం చేశారు. మోడీ రెండోసారి గెలుపొందడంలో ఇది కీలకమైన అంశం. ఇప్పుడు, మాత్రం మోడీ, బీజేపీలు దీనిపై మౌనం వహిస్తున్నాయని రైతన్నలు అంటున్నారు. హర్యానాలోని బీజేపీ పాలనలో రైతులపై అక్కడి ప్రభుత్వం అధికార బలాన్ని ప్రయోగిస్తూ వారిని నియంత్రిస్తున్నది. హర్యానా సరిహద్దు దాటి ఢిల్లీకి చేరుకోకుండా కఠినమైన చర్యలను ప్రయోగిస్తున్నది. రైతుల హక్కులను కాలరాసిన మోడీ సర్కారు.. మళ్లీ ఇప్పుడు రామ మందిర నిర్మాణం పూర్తి చేశామనీ , రామ రాజ్యం వచ్చిందంటూ రాజకీయాలు మొదలు పెట్టిందని రైతులు అంటున్నారు.

బీజేపీ అనుకూల మీడియా తప్పుడు కథనాలు

కార్పొరేట్ నియంత్రణలో ఉన్న మోడీ, బీజేపీ అనుకూల మీడియా ప్రభుత్వం కోసం అవిశ్రాంతంగా ప్రచారంలో నిమగ్నమై ఉన్నదని రైతులు ఆరోపిస్తున్నారు. రైతుల పోరాటం విషయంలో తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వార్తలు రైతులను, వారి న్యాయమైన పోరాటాన్ని కించపరిచేలా ఉన్నాయని అంటున్నారు.

రైతుల పట్ల ఉదాసీనత.. కార్పొరేట్‌లకు అనుకూలం

మోడీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్ర వివక్షను ఎదుర్కొంటున్నది. కేంద్రం చూపు మాత్రం కార్పొరేట్ సంస్థలపై ఉన్నది. వాటికి తాము చెల్లించాల్సిన పన్ను రేట్లను తగ్గించి తాయిళాలు ప్రకటిస్తున్నది. కార్పొరేట్ పన్ను రేటును 30 శాతం నుంచి 22 శాతానికి భారీగా తగ్గించింది. కొత్తగా ఏర్పాటైన కంపెనీలకు పన్ను రేటును 25 శాతం నుంచి 15శాతానికి తగ్గించింది. పన్ను రేట్ల చర్యల ఫలితంగా ఖజానాకు రూ. 1,45,000 కోట్ల నష్టం వాటిల్లింది.

పన్ను తగ్గింపుల వల్ల కార్పొరేట్ సంస్థలు రూ. 6 లక్షల కోట్లు ఆర్జించాయని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. అయితే, కోట్లాది మంది భారతీయులకు ఆహార భద్రతను, జీవనోపాధిని కల్పిస్తున్న వ్యవసాయ రంగం చాలా కాలంగా నష్టపోతున్నది. అలాంటి రంగానికి చేయూతనందించాల్సిన మోడీ సర్కారు నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించటం రైతులకు శాపంగా మారిందని రైతు సంఘాల నాయకులు అంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే, దేశంలో వ్యవసాయ సంక్షోభం తప్పదని వారు హెచ్చరిస్తున్నారు.

శంభూ సరిహద్దులో బ్లాక్ డే పాటిస్తున్న రైతులు

రైతులపై మళ్లీ దాడి

హర్యానా పోలీసుల దాష్టీకం • పలువురికి గాయాలు, ధ్వంసమైన ట్రాక్టర్లు • ఖనౌరీ సరిహద్దులో మరో రైతు మృతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

యువరైతును అమానుషంగా పొట్టన పెట్టుకున్న హర్యానా పోలీసులు శుక్రవారం మరోసారి రైతులపై దాడి చేశారు. శుక్రవారం హర్యానాలోని హిస్సార్ జిల్లా నార్నౌండ్ సబ్ డివిజన్‌లో ఖేరీ చోప్తా వద్ద నిరసన తెలుపుతున్న రైతులపై పోలీసులు లాఠీచార్జి చేశారు. ఈ దాడిలో పలువురు రైతులు గాయపడ్డారు. ఖాప్ పంచాయతీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు ట్రాక్టర్లతో పరేడ్ నిర్వహిస్తుండగా, పోలీసులు అడ్డుకోడానికి యత్నించారు. ఈ సందర్భంగా తోపులాట జరిగింది. ఎలాంటి హెచ్చరిక లేకుండానే పోలీసులు లాఠీలతో విరుచుకుపడ్డారు. రైతులపైకి డ్రోన్లతో విష రసాయనాలతో కూడిన టియర్ గ్యాస్ షెల్స్, రబ్బర్ బులెట్లు, పెల్లెట్ గన్స్ ప్రయోగించిన ఘనత హర్యానాలో బిజెపి ప్రభుత్వానిదే. యువరైతును కాల్చి చంపి 48 గంటల్లోనే మరో రైతు గుండె ఆగి చనిపోయాడు. దీంతో ఈ ఉద్యమంలో మరణిం చిన రైతుల సంఖ్య అయిదుకు చేరింది.

ఫిబ్రవరి 13 నుండి ఖానౌరీ సరిహద్దు వద్ద నిరసనల్లో పాల్గొంటూ వస్తున్న భటిండా జిల్లా అమర్‌పురా గ్రామానికి చెందిన 62 ఏళ్ల రైతు దర్శన్ సింగ్ శుక్రవారం మరణించారు.

అంబాలా జిల్లాకు చెందిన కొంతమంది రైతు నాయకులపై జాతీయ భద్రతా చట్టం (నాసా యాక్టు)ను ప్రయోగించారు. రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో వెనక్కి తీసుకున్నారు. నిరసన సందర్భంగా ప్రభుత్వ ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లినా రైతులే దానికి బాధ్యత వహించాలని హర్యానా పోలీసులు బెదిరించారు. నిరసనలు తెలిపేందుకు ముందస్తు అనుమతి తప్పనిసరి అంటూ రైతు నాయకుల ఇళ్లకు నోటీసు అతికించారు. బికెయు (షహీద్ భగత్ సింగ్) అధ్యక్షుడు అమర్జీత్ సింగ్ మొహ్రీ ఇంటికి కూడా పోలీసులు ఇదే తరహా నోటీసు అతికించారు.

పంజాబ్‌లోని ఖానౌరీ సరిహద్దులో యువ రైతు శుభకరన్ సింగ్‌ను బలిగొన్న హర్యానా ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ఎస్‌కెఎం ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం దేశవ్యాపితంగా బ్లాక్ డే పాటించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా, హర్యానా ముఖ్యమంత్రి ఎంఎల్ ఖట్టర్, హర్యానా రాష్ట్ర హెూం మంత్రి అనిల్ విజ్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. గ్రామాలు, పట్టణా ల్లో విస్తృతంగా కాగడా ప్రదర్శనలు నిర్వహించారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోటి రూపాయల పరిహారం: పంజాబ్ ప్రభుత్వం

మాకు న్యాయం కావాలి.. ఆర్థిక సాయం కాదు : శుభకరన్ కుటుంబం

శుభకరన్ సింగ్ కుటుంబానికి రూ. 1 కోటి, ఉద్యోగం ఇవ్వడానికి పంజాబ్ భగవంత్ మాన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎస్‌కెఎం స్వాగతించింది. ఫిబ్రవరి 23న చండీగఢ్‌లో జరిగిన ఎస్‌కెఎం జనరల్ బాడీ సమావేశం ఈ డిమాండ్‌ను లేవనెత్తింది. పంజాబ్ ప్రభుత్వానికి ఎస్‌కెఎం తన డిమాండ్‌ను పునరుద్ఘాటించింది. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, హర్యానా సిఎం ఖట్టర్, రాష్ట్ర హెూం మంత్రి అనిల్ విజ్, రైతు మరణానికి కారణమైన పోలీసు, రెవెన్యూ అధికారులపై ఐపిసి సెక్షన్ 302 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది.

పంజాబ్ ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయాన్ని స్వీకరించేందుకు శుభకరన్ సింగ్ కుటుంబం తిరస్కరించింది. తమకు న్యాయం కావాలని, డబ్బు, ఉద్యోగం తమ కుమారుడిని తెచ్చి ఇవ్వలేవని సింగ్ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

ఢిల్లీ లిక్కర్ కేసులో నిందితురాలిగా కవిత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితురాలిగా పేర్కొంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేరు సిబిఐ ఛార్జిషీటులో పేర్కొంది. ఈ నెల 26న విచారణకు హాజరుకావాలని కవితకు సిబిఐ నోటీసులు ఇచ్చింది. కాగా, ఇప్పటి వరకు ఆమెను నిందితురాలిగా చేర్చకుండానే సాక్షిగా పేర్కొంటూ నోటీసులు జారీ చేసి విచారించింది. ఇప్పటికే అరెస్ట్ అయిన నిందితుల నుంచి సేకరించిన సమాచారం మేరకు కవితను సిబిఐ ప్రశ్నించనున్నట్లు సమాచారం.

బెంగాల్‌లో సెక్స్ రాకెట్

- సూత్రధారి బిజెపి నేత
- అతడితో సహా 10 మంది అరెస్టు

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లోని హౌరా జిల్లాలో సెక్స్ రాకెట్ వ్యవహారం కలకలం రేపుతోంది. బిజెపి స్థానిక నేత సవ్యసాచి ఘోష్ ఈ రాకెట్‌కు కీలకసూత్రధారిగా వ్యవహరించినట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో ఆయనతో పాటు మరో 10 మందిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. హౌరా జిల్లాలోని ఒక హోటల్‌ను కేంద్రంగా చేసుకొని ఈ సెక్స్ రాకెట్ నడుపుతున్నట్లు సీనియర్ పోలీసు అధికారి శుక్రవారం తెలిపారు. కోర్టు వీరిని వారం రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగించింది. అదే సమయంలో దుండగుల బారి నుంచి పలువురు బాలికలు, యువతులను కూడా కాపాడినట్లు చెప్పారు. మరోవైపు సెక్స్ రాకెట్ నడుపుతున్న కాషాయ నేతలను కాపాడేందుకు బిజెపి యత్నిస్తోందని రాష్ట్రంలోని అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. అయితే తృణమూల్ నేతలు దారుణాలకు పాల్పడిన సందేశ్‌ఖలి సంఘటనల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఈ వ్యవహారాన్ని తృణమూల్ ముందుకు తెస్తోందని బిజెపి నేతలు ప్రత్యారోపణలు గుప్పించింది. అక్రమాలు, అవినీతి మయంలో మునిగిన ఈ రెండూ పార్టీలనూ తిరస్కరించాలని మరోవైపు వామపక్షాలు, ఇతర పార్టీలు ప్రజలను కోరుతున్నాయి.

ఢిల్లీ చలో కార్యక్రమం

- 29 వరకు నిలుపుదల

న్యూఢిల్లీ: కనీస మద్దతు ధర, విద్యుత్ సంస్కరణల చట్ట సవరణ బిల్లు ఉపసంహరణ తదితర డిమాండ్లపై చర్చల్లో ప్రతిష్టంభన నెలకొన్నందున ఈ నెల 29వరకు ఢిల్లీ చలో కార్యక్రమాన్ని నిలుపుదల చేయనున్నట్లు రైతు శర్వాన్ సింగ్ పాంధేర్, జగ్జిత్ సింగ్ దాలేవాల్ వెల్లడించారు. వారు శుక్రవారం నాడు శంభు సరిహద్దులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, 29 తరువాత ఢిల్లీ చలోకు సంబంధించిన తదుపరి కార్యాచరణను రూపొందిస్తామని అన్నారు. అంతవరకు శంభు, ఖనోరి సరిహద్దుల్లోనే తమ నిరసనలను వివిధ రూపాల్లో తెలియజేస్తామన్నారు. మోడీ ప్రభుత్వం రైతుల నుంచి వ్యవసాయాన్ని లాక్కొని కార్పొరేట్లకు అప్పగించాలని చూస్తోందని, ఈ ఆటలు తాము సాగనివ్వబోమని వారు హెచ్చరించారు.

పంచాయితి ఉప ఎన్నికల్లో ఎల్‌డిఎఫ్ బలం రెట్టింపు

తిరువనంతపురం : కేరళలో పలు జిల్లాల్లో జరిగిన పంచాయితీ ఉప ఎన్నికల్లో ఎల్‌డిఎఫ్ మంచి పురోగతిని సాధించింది. తన బలాన్ని పెంచుకుంది. తనకున్న ఐదు స్థానాలను పదికి పెంచుకోగలిగింది. అదే సమయంలో యుడిఎఫ్ సీట్లు 13 నుండి 10కి పడిపోగా, గతంలో నాలుగు స్థానాలు కలిగివున్న బిజెపి ఈ దఫా మూడు స్థానాలకే పరిమితమైంది. ఎర్నాకులం జిల్లాలోని నెడుంబసెరి పంచాయితీలో యుడిఎఫ్ వార్డును కూడా ఎల్‌డిఎఫ్ గెలుచుకోవడంతో యుడిఎఫ్ పాలనా పగ్గాలను కోల్పోయింది. తిరువనంతపురం జిల్లాలో కార్పొరేషన్ స్థానంతో సహా రెండు బిజెపి వార్డులను ఎల్‌డిఎఫ్ కైవసం చేసుకుంది. మొత్తంగా యుడిఎఫ్ నుండి నాలుగు స్థానాలను, బిజెపి నుండి మూడు స్థానాలను ఎల్‌డిఎఫ్ కైవసం చేసుకుంది. ఎల్‌డిఎఫ్‌కు చెందిన ఒక వార్డులో కాంగ్రెస్, మరో వార్డులో బిజెపి గెలుపొందింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లో రామాలయ నిర్మాణాన్ని ఉపయోగించి మతోన్మాద ప్రచారం చేసినా బిజెపి ఓడిపోయింది. అక్కడ వెల్లార్ వార్డును బిజెపి నుండి ఎల్‌డిఎఫ్ కైవసం చేసుకుంది.

కార్పొరేట్ల 'క్లాస్' మోసాలు

- స్టార్టప్‌ల పేరుతో ఆర్థిక అవకతవకలు
- బైజూస్, పేటియం ఉదంతాలే తార్కాణం

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

భారత కార్పొరేట్ కంపెనీల ఆర్థిక మోసాలకు అవధుల్లేకుండా పోతున్నాయి. ముఖ్యంగా స్టార్టప్‌ల పేరుతో ప్రారంభమై దిగ్గజ సంస్థలుగా మారినటువంటి ఎడ్‌టెక్ సంస్థ బైజూస్, డిజిటల్ చెల్లింపుల వేదిక పేటియం పేమెంట్ బ్యాంక్ లిమిటెడ్ (పిపిబిఎల్) సంస్థల్లో ఇటీవల వెలుగు చూసిన మోసాలు నివ్వెరపరుస్తున్నాయి. ఏడాది క్రితం రూ.1.80 లక్షల కోట్ల విలువ చేసిన బైజూస్.. ఇప్పుడు రూ.20వేల కోట్ల దిగువకు పడిపోయింది. మరోవైపు శేఖర్ శర్మ వ్యవస్థాపకులుగా ఉన్న పిపిబిఎల్ తీవ్ర ఆర్థిక మోసాలకు పాల్పడిందనిఇటీవల ఆర్‌బిఐ వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో స్టాక్ మార్కెట్‌లో ఆ షేర్ భారీ పతనంతో ఇన్వెస్టర్లు లబోదిబోమంటున్నారు. ఈ మోసాలు దేశంలోనిస్టార్టప్‌లకుఅప్రతిష్ట తెచ్చి పెట్టాయి. ఈ రంగంలో కొత్త పెట్టుబడులపై ఆశలు సన్నగిల్లేలా చేశాయి.

బైజూస్ వ్యవస్థాపకులు అనర్హులు అంటూ అందులో పెట్టుబడులు పెట్టిన అంతర్జాతీయ ఇన్వెస్టర్లు తీవ్రంగా మండిపడుతున్నారు. కంపెనీ బోర్డు సభ్యులను తొలగించి కొత్త బోర్డును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.. సంస్థ ఆర్థిక లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టాలని కోరారు. ఈ డిమాండ్లతో బెంగళూరులోని నేషనల్ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి)లో నలుగురు ఇన్వెస్టర్ల గ్రూపు పిటిషన్ దాఖలు చేసింది. దావా వేసిన ఇన్వెస్టర్లలో ప్రోసస్, జనరల్ అట్లాంటిక్, సోఫినా, పీక్ ఎక్స్‌వి ఉన్నాయి. వీరికి టైగర్, ఓల్ వెంచర్స్ వంటి వాటాదారుల మద్దతూ ఉంది. శుక్రవారం జరిగిన కంపెనీ అసాధారణ వార్షిక బోర్డు సమావేశానికి బైజూస్ వ్యవస్థాపకులు, సిఇఒ బైజూ రవీంద్రన్ సహా ఆయన కుటుంబ సభ్యులు హాజరు కాకపోవడం గమనార్హం. కంపెనీలో చోటు చేసుకుంటున్న వ్యవహారాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వారు కోర్టును ఆశ్రయించారు.

బైజూస్ రవీంద్రన్, పేటీఎం విజయ్ శేఖర్ శర్మ

బైజూస్ యాజమాన్యం వేధింపులు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆరోపించారు. అసాధారణ వార్షిక బోర్డు జరుగుతున్న రోజే ఎన్‌సిఎల్‌టిని ఇన్వెస్టర్ల గ్రూప్ ఆశ్రయించడంతో వారు బైజూస్ అంశాన్ని తీవ్రంగా తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. కంపెనీని నడిపించేందుకు సిఇఒ రవీంద్రన్ సహా ఇతర వ్యవస్థాపకులను అనర్హులుగా ప్రకటించాలని ఎన్‌సిఎల్‌టిని కోరారు. ఇటీవలే ముగిసిన రైట్స్ ఇష్యూను సైతం రద్దు చేయాలని అన్నారు. ఇన్వెస్టర్ల హక్కులకు భంగం కలిగించే ఎలాంటి కార్పొరేట్ చర్యలను కంపెనీ యాజమాన్యం తీసుకోకుండా నిలువరించాలని సూచించారు. వ్యవస్థాపకుల ఆర్థిక అవకతవకల వల్ల కంపెనీ అనుబంధ విభాగమైన ఆకాశ్‌పై నియంత్రణ కోల్పోతున్నామని ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు బైజూస్ ఆల్ఫా దివాలా దశకు చేరుకుందని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా కార్పొరేట్ పాలనాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. సింగపూర్‌కు చెందిన నార్త్‌వెస్ట్ ఎడ్యుకేషన్ కంపెనీ కొనుగోలు విషయంలో అనధికారిక కార్పొరేట్ చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు.

మరోవైపు పేటియం పేమెంట్ బ్యాంక్ సేవలు మార్చి 15 తర్వాత దాదాపుగా పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఈ సంస్థలో భారీ మొత్తాల్లో మనీలాండరింగ్ జరిగిందని ప్రాథమిక విచారణలో వెల్లడి కావడంతో ఇటీవల ఆ సంస్థపై ఆర్‌బిఐ వేటు వేసిన విషయం తెలిసిందే. పిపిబిఎల్ ద్వారా వందల కోట్ల రూపాయల సందేహాస్పద లావాదేవీలు జరిగాయి. లక్షల సంఖ్యలో తప్పుడు కెవైసి ఖాతాలు, కొన్ని వేల సందర్భాల్లోనూ ఒకే పాన్ కార్డును బహుళ ఖాతాలను తెరవడానికి ఉపయోగించింది. పేటియం పేమెంట్ బ్యాంక్‌లో 2021లోనే తీవ్రమైన కెవైసి, యాంటీ మనీ లాండరింగ్ ఉల్లంఘనలను గుర్తించి.. ఆర్‌బిఐ హెచ్చరించినప్పటికీ ఆ సంస్థ యాజమాన్యం పెడ చెవిన పెట్టింది. పేటియం ఆర్థిక మోసాలపై పరిణామా లపై ఇడి విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

బైజూస్, పేటియంల్లో ఫోరెన్సిక్ ఆడిట్‌లు చాలా కాలం క్రితమే జరిగి ఉండాల్సిందని నిపుణులు అంటున్నారు. రెగ్యులేటరీ సంస్థల నిర్లక్ష్యం ఫలితంగా భారీ తొలగిం పులు, ఆర్థిక నష్టాలు, చట్టపరమైన సవాళ్లతో సహా పారదర్శకత కలిగిన స్టార్టప్‌లు గడ్డుకాలాన్ని ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బైజూ రవీంద్రన్, శేఖర్ శర్మ లాంటి ఒక వ్యక్తిని కీర్తించి పెట్టుబడులు కుమ్మరించే వారికి ఇవో పెద్ద గుణ పాఠాలుగా చెప్పొచ్చని అభిప్రాయపడుతున్నారు.

జన్నత్ హుస్సేన్ కృషి మరువలేనిది

- ఎపి, తెలంగాణ సిఎంలు సహా పలువురు సంతాపం

ప్రజాశక్తి- సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా), హైదరాబాద్ బ్యూరో

రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జన్నత్ హుస్సేన్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో పలు హోదాల్లో ఆయన తెలుగు రాష్ట్రానికి సుదీర్ఘ సేవలందించారని రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. హుస్సేన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పలువురు నేతలు, అధికారులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2004లో అమల్లోకి తెచ్చిన ఉచిత విద్యుత్ పథకం విధివిధానాలను రూపొందించి రైతులకు మేలు చేయడంలో జన్నత్ హుస్సేన్ విశేషంగా కృషి చేశారు. ఈ పథకంపై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సంతకం చేసిన సమయంలో ఆయన పక్కనే ఉన్నారు. ప్రజల మనిషిగా జన్నత్ హుస్సేన్ అందరూ భావించేవారు. అత్యుత్తమ అధికారులలో ఒకరైన ఆయన ఔదార్యత, సరళత, అవసరమైన వారికి సహాయం చేయడం మరువలేనిదని ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. తాను ఉన్నత పదవిలో పనిచేసిన విషయాన్ని అల్జీమర్స్ వ్యాధి వల్ల ఆయనకు మచ్చుకు కూడా గుర్తు లేకుండాపోయింది.


అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ పథకం ఫైల్‌పై సంతకం చేస్తున్న సమయంలో పక్కనే ఉన్న జన్నత్ (ఫైల్)

అన్నీ నోటి మాటలే!

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులు అంగీకరించలేదు.

ఆందోళనలు కొనసాగుతాయి : బండి శ్రీనివాసరావు

ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం లిఖిత పూర్వక హామీ ఇచ్చే వరకూ తమ ఆందోళన కొనసాగుతుందని ఎపి ఎన్‌జిఒ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు తెలిపారు. మంత్రులు చెప్పిందే చెబుతున్నారని పేర్కొన్నారు. అన్నీ చేస్తామంటున్నారు తప్ప స్పష్టమైన హామీ ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 27వ తేదీన తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం యథావిధిగా జరుగతుందని అన్నారు. పిఆర్‌సి సమయంలో ఐఆర్ ఇవ్వడం ఆనవాయితీ అని అది కూడా లేదని చెబుతున్నారని అన్నారు. ఏది అడిగినా తాము మరలా అధికారంలోకి వచ్చిన తరువాత చేస్తామంటున్నారని, ఇదేమిటో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు.

ఐఆర్ ఇవ్వబోమంటున్నారు : బొప్పరాజు

పిఆర్‌సి సందర్భంలో గత సంప్రదాయాల ప్రకారం ఇస్తున్న ఐఆర్‌ను ఇచ్చేది లేదని అంటున్నారని ఎపిజెఎసి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. రిటైర్‌అయిన పెన్షనర్లకు గత పిఆర్‌సి చర్చల సందర్భంగా అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ తగ్గించారని, దాన్ని పునరుద్ధరించాలని కోరినట్లు పేర్కొన్నారు. రూ.14 వేల కోట్ల ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వాలని కోరారు. వీటిపై చర్చించుకుని వచ్చి చెబుతామన్నారని తెలిపారు.

సానుకూలత వ్యక్తం చేశారు : వెంకట్రామిరెడ్డి

ఉద్యోగ సంఘాల చెప్పిన అంశాలపై ప్రభుత్వ ప్రతినిధులు సానుకూల స్పందన వ్యక్తం చేశారని సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కె.వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఆర్థికేతర అంశాలపై త్వరలోనే నిర్ణయం వెలువరిస్తామన్నారని, ఆర్థికపరమైన అంశాలపై చర్చిస్తామన్నారని వివరించారు. జులైతో మంచి పిఆర్‌సి ఇస్తామన్నారని పేర్కొన్నారు.

అంతరాలు చెరిపేశాం

(మొదటిపేజీ తరువాయి)

ఉగాది నాటికే ఇవ్వాలని భావిస్తే చంద్రబాబు, ఆయన మనుషులు అనేక ఆటంకాలు కలిగించారని, కోర్టులకు వెళ్లి ఆపే యత్నాలు చేశారని విమర్శించారు. ఇళ్ల స్థలాలు ఇస్తుంటే వద్దంటూ 1,191 కేసులు వేశారని ధ్వజమెత్తారు. ఒంగోలులో న్యాయపరమైన చిక్కులు అధిగమించి 21 వేల మందికి పట్టాలు ఇస్తున్నామన్నారు. వీటితోపాటు ఇళ్లనూ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ధనికుల పిల్లలకు, పేదల పిల్లలకు మధ్య అంతరం చెరిపేసేందుకే ప్రభుత్వ బడుల్లోనూ ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టామన్నారు. ధనికులకే అందుబాటులో ఉండే కార్పొరేట్ వైద్యం పేదలకు అందించేందుకు ఆరోగ్యశ్రీలో 3,300 రకాల వ్యాధులను చేర్చామని తెలిపారు. రూ.25 లక్షల వరకూ ఉచితంగా వైద్యం చేయించుకునే అవకాశం కల్పించామన్నారు. ఫ్యామిలీ డాక్టర్, విలేజీ క్లినిక్‌లు, ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాలతో పేదలకు ఇంటి వద్దకే వెళ్లి వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారిత కోసం చేపట్టిన పథకాల వల్ల వారికి భద్రత పెరిగిందని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు బటన్ నొక్కుడుతోనే రూ.2.55 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లోకి వెళ్లాయన్నారు. నామినేటెడ్ పదవుల్లోనూ 50 శాతం పేదలకు ఇచ్చామని తెలిపారు. మీ ఇంట్లో ఏదైనా మంచి జరిగిందనిపిస్తే మీ బిడ్డను దీవించాలని కోరారు. రూ.334 కోట్లతో ఒంగోలు నగరానికి రోజు తాగునీరు అందించే పథకానికి సిఎం జగన్ అక్కడే శంకుస్థాపన చేశారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభలో మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, వైసిపి కో-ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మేయర్ సుజాత, ఎమ్మెల్యే కరణం బలరాం, జిల్లాలోని పలువురు శాసనసభ్యులు పాల్గొన్నారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి కార్యక్రమానికి దూరంగా ఉన్నారు.

ప్రజాసంఘాల నాయకుల అరెస్టు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఒంగోలు పర్యటన నేపథ్యంలో పలువురు ప్రజాసంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావును టూ టౌన్ పోలీసులు గురువారం రాత్రి అరెస్టు చేసి ఆ తర్వాత విడిచిపెట్టారు. మరలా శుక్రవారం ఉదయం అరెస్టు చేసి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వినోద్‌ను వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం ఉదయం అరెస్టు చేసి సాయంత్రం విడిచి పెట్టారు.

ఇజ్రాయిల్ ఆధీనంలోకి వెస్ట్‌బ్యాంక్, గాజా

- యుద్ధం అనంతర ప్రణాళిక పేరిటతో ప్రధాని నెతన్యాహూ వెల్లడి



జెరుసలేం : పాలస్తీనా పౌరులపై యుద్ధో న్మాదంతో ఊగిపోతున్న ఇజ్రాయిల్ మరోమారు తన అహంకారాన్ని చాటుకుంది. యుద్ధం అనంతర ప్రణాళిక పేరుతో 'వెస్ట్‌బ్యాంక్, గాజా, జోర్డాన్ పశ్చిమ భాగం' తమ ఆధీనంలోకి వస్తాయని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి నెతన్యాహు శుక్రవారం ప్రకటించారు. హమాస్ సాయుధులను నిర్మూ లించే నెపంతో పాలస్తీనియన్ పౌరులపై ఇజ్రాయిల్ అమానవీయరీతిలో ఐదు నెలలుగా మారణకాండ సాగిస్తున్న సంగతి తెలిసిందే. ఒకవేళ ఈ యుద్ధం ముగిస్తే.. పాలస్తీనా భూభాగంలో పాలనా పరిస్థితులకు సంబంధించి ఏం చేయాలనే దానిపై నెతన్యాహు ఈ ప్రణాళిక రూపొందించారు. వెస్ట్ బ్యాంక్, గాజాతో సహా జోర్డాన్ పశ్చిమభాగంలో భద్రతా నియంత్రణ మొత్తం ఇజ్రాయెల్ చేతిలో ఉంటుందని అందులో ప్రతిపాదించారు. దీనిని ఇజ్రాయెల్ సెక్యూరిటీ కేబినెట్ ముందు ఆమోదానికి ఉంచారు. పాలస్తీనియన్లతో పరిష్కారం అనేది రెండు పక్షాల మధ్య ప్రత్యక్ష చర్చల ద్వారానే సాధ్యపడుతుందని చెప్పుకొచ్చారు. గాజా-ఈజిప్టు సరిహద్దులోనూ ఇజ్రాయెల్ ఉనికి ఉంటుందని నెతన్యాహు ప్రతిపాదించారు. రఫా క్రాసింగ్‌తోపాటు స్థానికంగా స్మగ్లింగ్ ప్రయత్నాలను అడ్డుకునేందుకు ఈజిప్టు, అమెరికాలకు సహకరిస్తామన్నారు. గాజాలో శాంతిభద్రతలను కాపాడుతూ హమాస్ పాలనను భర్తీ చేసేందుకు స్థానిక ప్రతినిధులతో కలిసి పనిచేస్తామని కూడా పేర్కొన్నారు.

గాజా మానవసాయం కోసం పిలుపునిచ్చిన ఐరాస నేతత్వంలోని పాలస్తీనా శరణార్థి ఏజెన్సీని కూడా మూసివేయాలని ఆయన ప్రతిపాదించారు. దాని స్థానంలో ఇతర అంతర్జాతీయ సహాయ బందాలను కొనసాగించాలని పేర్కొన్నారు.

ఉమ్మడి పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆళ్ల రామకృష్ణ తనకు కావాల్సిన వ్యక్తని, ఆయనపై ఉన్న తీవ్ర ఒత్తిడివల్లే వెనక్కు వెళ్లాడని, ఎక్కడ ఉన్నా బాగుండాలని కోరుకుంటున్నట్లు ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

రెండు అంశాలపై ఏకాభిప్రాయం : వి. శ్రీనివాసరావు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపిని, దాని మద్దతుదారులను ఓడించడమే లక్ష్యంగా కలిసి పనిచేస్తామని చెప్పారు. చర్చల్లో రెండు విషయాలపై ఏకాభిప్రాయం వచ్చిందని, ఒకటి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపి, దానికి కొమ్ముకాస్తూ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న వైసిపికి, టిడిపి జనసేన కూటమికి వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పరస్పరం సహకరించుకుని ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇండియా బ్లాకులో అనేక చిన్నచిన్న పార్టీలు ఉన్నాయని, అన్నిటితోనూ సహకరించుకుని ఎన్నికల్లో పరస్పరం పోటీపడకుండా దుష్టకూటములను ఓడించాలని నిర్ణయించామని తెలిపారు. వైసిపి పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, యువత భవిష్యత్‌ను నాశనం చేశారని, డిఎస్‌సి ఇవ్వకుండా లక్షమందిని వీధులపాలు చేశారని విమర్శించారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని ప్రజలు చెత్తబుట్టలో పడేశారని, అటువంటి బిజెపితో కలవడం సిగ్గుచేటని, దీనిపై చంద్రబాబు సంజాయిషీ ఇవ్వాలని కోరారు. ఈ విషయంలో ప్రజలను దగా చేస్తున్నారని, అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఏ ముఖ్యమంత్రి తిరగనన్ని సార్లు జగన్ ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని, రాజధానికి, పోలవరానికి నిధులు తేలేకపోయారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు అమ్మకాన్ని ఆపలేకపోయారని చెప్పారు. రెండేళ్ల క్రితం కడప స్టీలుకు జిందాల్‌తో శంకుస్థాపన చేశారని, ఇప్పటి వరకూ పునాది రాయి కూడా వేయలేదని అన్నారు.. ఈ మూడుశక్తులకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. దళితులు, మైనార్టీలు, మహిళలకు బిజెపి తీరని అన్యాయం చేస్తోందని, సామాజిక న్యాయానికి గోరీ కడుతున్నారని పేర్కొన్నారు.

బాబు, పవన్, జగన్ మోడీకి దాసోహం : రామకృష్ణ

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధానమైన ప్రాంతీయ పార్టీలు బిజెపికి భయపడుతున్నాయని తెలిపారు. జగన్, బాబు, పవన్ మోడీకి దాసోహమంటున్నారని అన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని బిజెపి దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. ఇతర ప్రజాతంత్ర పార్టీలను కలుపుకుంటామని, బిజెపి మళ్లీ అధికారంలోకి రాకుండా చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని పేర్కొన్నారు. దీనిపై ఈ ప్రభుత్వం సిగ్గుపడాలని అన్నారు.

మీ కోసం

అగరొత్తుల ఖాళీ పెట్టెలను బీరువాలో చీరల మధ్య ఉంచితే చీరలు సువాసన విరజిమ్ముతాయి.

జీవన సౌరభం

వైఫల్యం నిరాశకు కారణం కాకూడదు. కొత్త ప్రేరణకు పునాది కావాలి.

చికిత్స



రామ్ గోపాల్ సైన్స్ ఉపాధ్యాయుడు. వారి ఇంటి పక్కనే రామయ్య కుటుంబం ఉంది. రెండు కుటుంబాలకు మంచి సఖ్యత ఉంది. ఓ రోజు రామయ్య రెండేళ్ల మనవడికి తీవ్ర జ్వరం వచ్చింది. వైద్యులు పరీక్షించి రెండు రోజుల్లో తగ్గుతుంది అన్నారు. అయినా పిల్లవాడు ఏడుపు మానలేదు, జ్వరం అలానే ఉంది. ఏమి చేయాలో అర్థం కాక 'ఏదో చెడుపు జరిగింది, అంత్రం వేస్తే తగ్గుతుంది' అని ఎవరో చెప్పగా రామయ్య విన్నాడు. వెంటనే రామ్ గోపాల్ దగ్గరకు వెళ్ళి 'సార్ బాబుకు జ్వరం తగ్గలేదు, ఏడుపు మానలేదు, అంత్రం వేయిద్దాం.. తోడు రండి' అని పిలిచాడు.

అప్పుడు రామ్ గోపాల్ 'చూడు రామయ్య.. అవన్నీ మూఢ నమ్మకాలు. చెడుపు ఏమి ఉండదు. నా మాట విని వెళ్లకు. వైద్యుల సూచనలు పాటించు. చాలా మంది ఇలానే అంత్రాలు కట్టించుకుంటున్నారు. వాటిలో ఏ శక్తీ ఉండదు. డాక్టరు చెప్పినట్లు చెయ్యి. బాబుకు పూర్తిగా తగ్గిపోతుంది, టెన్షన్ పడకు' అని ధైర్యం చెప్పాడు. రామయ్య వైద్యులు ఇచ్చిన మందులు వాడాడు. బాబుకు పూర్తిగా నయమైంది.

బాబుని చూసిన రామయ్య సంతోషంగా రామ్ గోపాల్ దగ్గరకు వెళ్ళాడు. "సార్ బాబుకు పూర్తిగా తగ్గింది. బాగా యాక్టివ్‌గా ఉన్నాడు' అన్నాడు. అప్పుడు రామ్ గోపాల్, 'చూడు రామయ్య ఏ జ్వరమూ అంత్రాలకు తగ్గదు. సైన్స్ ఇంత డెవలప్ అయినా ఇంకా మూఢ నమ్మకాలు నమ్మడమేంటి? నీలాంటి వాళ్లు కూడా వీటిని అనుసరించడం బాధాకరం. ఇకనైనా అటువంటి వాటికి దూరంగా ఉండు. ఏదైనా వైద్యం చేయించుకోవాల్సి వస్తే, వైద్యుల సలహా తీసుకో' అని హితబోధ చేశాడు. ఆ రోజు నుంచి రామయ్య ఎప్పుడూ అంత్రాల జోలికి వెళ్లలేదు.

- కనుమ ఎల్లారెడ్డి,
ఆస్టిన్, టెక్సస్ స్టేట్,
అమెరికా, 93915 23027.

దారి చెప్పండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న బొమ్మలో మూడు దారులు ఉన్నాయి. అయితే వాటిలో ఒక దారి గుండా వెళితేనే బయటకు రాగలం. ఆ దారి కనిపెట్టండి చూద్దాం.



నేను గీసిన బొమ్మ



ఆరిపాక త్రివిక్రమ్
5వ తరగతి, ఎంపిపిఎస్,
గొంపవాని పాలెం,
కె.కోటపాడు మండలం,
అనకాపల్లి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఉద్యోగం చేస్తున్న అమ్మల కోసం ...

ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డ ఎందరో మహిళలు అమ్మ అయిన తరువాత అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. రెండు వైపులా సమన్వయం చేసుకోలేక ఉద్యోగాలను వదిలి పెట్టేవారు కూడా ఉంటారు. ఎంతో కష్టపడి, ఇష్టపడి సాధించుకున్న కొలువైనా సరే, పిల్లల కోసం తృణప్రాయంగా తిరస్కరిస్తారు చాలామంది. రంగం ఏదైనా మహిళా ఉద్యోగులందరివీ ఇవే బాధలు. ఆఫీసు పనులు, బిడ్డల బాధ్యత వారిని కంటిమీద కునుకులేకుండా చేస్తుంది. పనిలో ఎంత తీరిక లేకుండా గడుపుతున్నా, వారి ధ్యాస అంతా ఇంటి దగ్గర వదిలివచ్చిన పిల్లలపైనే ఉంటుంది. ఈ సమస్యకి పరిష్కారం ఏంటి? ఆ ఉద్యోగినులు ప్రశాంతంగా పనిచేసుకునే మార్గం ఏంటి? బీహార్ ఔరంగాబాద్ జిల్లా ఐపిఎస్ అధికారి స్వప్న జి మేశ్రామ్ ఈ సమస్యకి పరిష్కారం చూపారు. ఏంటా పరిష్కారం? తెలుసుకుందాం.

లతకి గతేడాదే బాబు పుట్టాడు. ఆమె ఔరంగాబాద్ పరిధిలో మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తోంది. ప్రసూతి సెలవులు ముగించుకుని డ్యూటీకి హాజరయ్యే సమయం దగ్గర పడుతున్న కొద్దీ లత గుండెల్లో రాళ్లు పరుగెడుతున్నాయి. డ్యూటీకి వెళితే బిడ్డను ఎవరు చూసుకుంటారు? ఇదే ఆమె దిగులు. ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న భర్త కూడా తన వల్ల కాదంటూ చేతులెత్తేశాడు. ఇక బిడ్డను చూసుకోవాల్సింది లతే. కాని ఎలా? ఇరుగుపొరుగు ఇళ్ల దగ్గర ఎంతకాలం ఉంచగలదు! బంధువుల్లో కూడా బిడ్డను చూసుకునే వారు లేరు. డ్యూటీ తేదీ దగ్గర పడుతున్నకొద్దీ ఈ ఆలోచనలతో ఆమెకి పిచ్చెక్కిపోతోంది. ఈ బాధ

లత ఒక్కదానిదే కాదు. ఎంతోమంది మహిళా ఉద్యోగులది.

ఈ సమస్యకి ఐపిఎస్ స్వప్న ఓ చక్కని పరిష్కారం కనుగొన్నారు. రెండు నెలల క్రితమే ఆమె ఓ డే-కేర్ కేంద్రాన్ని (క్రెచ్) ప్రారంభించారు. అందులో మహిళా కానిస్టేబుళ్ల పిల్లలను సంరక్షించే బాధ్యతలను కొంతమంది ఉద్యోగులకు అప్పగించారు. 'ఒక్కోసారి మా కానిస్టేబుళ్లు చాలా దూరంలో విధులు నిర్వర్తిస్తూ ఉంటారు. ఆ సమయంలో ఇంటి దగ్గర పిల్లల గురించి బెంగ పడుతుంటారు. నేను ఎన్నో సార్లు వాళ్ల ఆందోళనగా ఉండడం చూశాను. అందుకే ఈ డే-కేర్‌ని ప్రారంభించాం. 'పల్నా ఘర్' పేరుతో దీన్ని నిర్వహిస్తున్నాం. కానిస్టేబుళ్ల విధుల నుండి ఇంటికి

వెళ్లేటప్పుడు వాళ్ల పిల్లలను తీసుకెళ్లేలా ఏర్పాట్లు చేశాం' అని క్రెచ్ కార్యకలాపాల గురించి స్వప్న చెబుతున్నారు.

క్రెచ్‌ల ఏర్పాటుపై అక్కడి మహిళా కానిస్టేబుళు ఎంతో ఆనందపడుతున్నారు. 'ఒక్కోసారి మేము అదనపు గంటలు పనిచేయాల్సి వస్తుంది. ఆ సమయంలో పిల్లల గురించి చాలా గాబరా పడతాం. కానీ 'పల్నా ఘర్' ఏర్పాటు చేశాక ఆ దిగులు పోయింది. ఇక్కడ మా పిల్లలు సురక్షితంగా ఉంటారు' అని కానిస్టేబుల్ కుందన్ కుమారి చెబుతోంది. 'ఈ జిల్లాలో నియమితులైన మహిళా కానిస్టేబుళ్లకు ఇది గొప్ప అవకాశం' అంటోంది రవింత కుమారి. ఈ క్రెచ్‌లోకి ఏడాది వయసు నుండి ఐదేళ్ల లోపు పిల్లల వరకు అనుమతి ఇస్తున్నారు. పాలు, ఆహారంతో పాటు అభ్యాస సామర్థ్యాలు ఉన్న పిల్లలకు విద్యా బోధన వంటి సదుపాయాలన్నీ ఉచితంగా అందిస్తున్నారు. పిల్లల సంరక్షణా బాధ్యతలను కొంతమంది మహిళా కానిస్టేబుళ్లకి అప్పగించారు. 24 గంటలూ వైద్యులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశారు. అనారోగ్యంగా ఉన్న పిల్లల కోసం ప్రత్యేక కౌంటర్లు, సిసిటీవీ నిరంతర పర్యవేక్షణలో ఈ క్రెచ్‌లు పనిచేస్తున్నాయి. ప్రతి రెండు రోజులకొకసారి సీనియర్ అధికారులు క్రెచ్‌లను సందర్శిస్తున్నారు.

ఉద్యోగుల సంరక్షణ కోసం ముఖ్యంగా మహిళా ఉద్యోగుల కోసం సోషలిస్టు దేశాలు ఎన్నో ఏళ్ల నుంచి ఈవిధమైన కార్యాచరణ అమలు చేస్తున్నాయి. మనదేశంలో కేరళ మినహా ఈ తరహా వసతులు ఏ రాష్ట్రంలోనూ లేవు. ఈ నేపథ్యంలో ఐపిఎస్ స్వప్న తీసుకున్న ఈ నిర్ణయం హర్షించతగ్గది. ఈ వసతులు భవిష్యత్తులో మరిన్ని రంగాల్లో అమలు కావాలని ఆశిద్దాం.

పుచ్చకాయ లాభాలు బోలెడు

వేసవి తాపం నుంచి రక్షించే పండ్లలో పుచ్చకాయ మొదటి స్థానంలో ఉంటుంది. చల్లదనంతో పాటు, తాజాగా తినగలిగే పండు ఇది. ఇందులో చాలా పోషకాలు ఉంటాయి. వీటి విత్తనాలు కూడా చాలా రకాల ప్రయోజనాలను చేకూరుస్తాయి.

- పుచ్చ గింజలు ఐరన్, పొటాషియం, విటమిన్లతో నిండి ఉంటాయి. పుచ్చపండుతో పాటు గింజలను తినడం వల్ల అనేక రకాలైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.
- అతిదాహం, చెమట ద్వారా వచ్చే ఖనిజ లవణాల లోపాలను పుచ్చకాయ తగ్గిస్తుంది.
- జ్వరంతో బాధపడేవారు పుచ్చకాయ రసంలో తేనె కలిపి తీసుకుంటే నీరసం తగ్గి తక్షణ శక్తి పుంజుకుంటారు.
- మలబద్ధకం ఉన్నవాళ్లు ప్రతిరోజూ తింటే సమస్య తగ్గుతుంది. పెదవుల్లో తేమ తగ్గకుండా కాపాడుతుంది.
- ఈ పండులో ఉన్న నీటి శాతం వల్ల మూత్రం సరిగ్గా రానివారు, మూత్ర విసర్జనలో మంట ఉన్నవారికి పుచ్చకాయ చక్కని ఔషధంగా పనిచేస్తుంది.
- పుచ్చపండు గింజలు యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.
- పుచ్చకాయలను తరచూ తీసుకోవడం వల్ల చర్మ క్యాన్సర్, ఇన్ఫెక్షన్ వంటి చర్మ రుగ్మతలు తగ్గుముఖం పడతాయి.
- వేసవి కాలంలో విరివిగా దొరికే వీటిలో బి విటమిన్లు, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఎలక్ట్రోలైట్లు కూడా సమృద్ధిగా అందుతాయి.
- ఇందులో ఉండే బి విటమిన్లు శరీరానికి శక్తినందిస్తే, పొటాషియం గుండెకు మేలు చేస్తుంది.
- వడదెబ్బ బారినపడి శరీరం నిస్తేజం కాకుండా కాపాడుతుంది.
- సౌందర్య పోషకంగా కూడా పుచ్చకాయ రసం ఉపయోగపడుతుంది. వేసవి కారణంగా కమిలినట్లు



తయారయ్యే చర్మానికి చల్లని పుచ్చకాయ గుజ్జు రాస్తే చర్మం నిగారింపును సంతరించుకుంటుంది.

- గ్లాసు పుచ్చకాయ రసంలో స్పూన్ తేనె కలిపి ప్రతిరోజు తీసుకుంటే గుండెజబ్బులు, మూత్రపిండాల వ్యాధులు తగ్గుతాయి.
- పుచ్చపండు గింజల్లో మెగ్నీషియం పుష్కలంగా ఉండటం వల్ల గుండె పనితీరు మెరుగుపడుతుంది. అంతేకాదు, గుండె సంబంధిత వ్యాధులు, హైపర్ టెన్షన్‌లు తగ్గి, జీవక్రియ సజావుగా జరుగుతుంది.

రైతులపై మోడీ కర్కశత్వం

- యువరైతు మృతికి బాధ్యత వహించాలి
- రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఢిల్లీలో రైతుల ఆందోళనపై పోలీసులు జరిపిన రబ్బరు బుల్లెట్ కాల్పుల్లో మరణించిన యువరైతు శుభకరణ్‌సింగ్ మృతికి కారుకులైన వారిని శిక్షించాలని, ఎంఎస్.సామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరుతూ వామపక్ష, రైతు సంఘాల ఆధ్వర్యాన శుక్రవారం బ్లాక్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసనలు, ధర్నాలు చేపట్టారు. మృతి చెందిన రైతు కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. రైతుల సమస్య పరిష్కారానికి చొరవ చూపకుంటే వారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

విశాఖ నిరసన ప్రదర్శనలో పాల్గొన్న ఐద్వా జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు పికె.శ్రీమతి, మరియం థావలే

ఐద్వా కేంద్ర కమిటీ ఆధ్వర్యాన విశాఖ డాబా గార్డెన్స్‌లో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. మోడీ, అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు పికె. శ్రీమతి, మరియం థావలే తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద బ్లాక్ డే నిర్వహించారు. అనకాపల్లిలో నాలుగు రోడ్ల కూడలి అంబేద్కర్ విగ్రహం వద్ద, నర్సీపట్నంలో నిరసన తెలిపారు.

శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ పట్టణం మడకశిరలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రైతుల పోరాటంపై బిజెపి ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవరిస్తోం దన్నారు. యువ రైతు మృతికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. మృతి చెందిన రైతు చిత్రపటానికి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ లెనిన్ సెంటర్‌లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులువి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభించే బిజెపిని, దానిని బలపరిచే పార్టీలను రాబోయే ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు మాట్లాడుతూ.. మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఉద్యమం సాగించవలసిన పరిస్థితి దాపురించిందన్నారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.పోలారి, ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య, ఎఐసిసిటియు రాష్ట్ర అధ్యక్షులు సుధీర్ పాల్గొన్నారు. కృష్ణాజిల్లా గుడివాడ తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. శ్రీకాకుళంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, మందసలో రాధాకృష్ణాపురం రైస్ మిల్లుల కూడలి వద్ద నిరసన ర్యాలీ చేపట్టారు. తూర్పు గోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, విజయనగరం జిల్లాల్లో ధర్నాలు జరిగాయి.

అదరగొట్టిన ఆకాశ్ దీప్

- అరంగేట్రం టెస్ట్‌లోనే మూడు వికెట్లు పడగొట్టిన యువ బౌలర్
- రూట్ సెంచరీ
- ఇంగ్లండ్ 302/7

రాంచీ: ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాల్గో టెస్ట్‌లో బెంగాల్ పేసర్ ఆకాశ్ దీప్ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో చోటు దక్కించుకున్న ఆకాశ్ దీప్.. అంచనాలకు తగ్గట్టుగానే రాణించాడు. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ టాపార్డర్‌ను కకావికలం చేసి తన అరంగేట్రాన్ని ఘనంగా చాటుకున్నాడు. బుల్లెట్ లాంటి బంతులతో తొలి మూడు వికెట్లు తీసి ఔరా అనిపించాడు. ఓపెనర్ క్రాలే వికెట్‌ను పడగొట్టి కెరీర్ తొలి వికెట్‌ను సాధించాడు. ఈ క్రమంలో సెలెక్టర్ల నమ్మకాన్ని వమ్ముచేయక డకెట్, పోప్ వికెట్లను పడగొట్టి టాపార్డర్‌ను కట్టడి చేశాడు.

నాల్గోటెస్ట్‌లో టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌ను యువ బౌలర్ ఆకాశ్ దీప్ కట్టడి

రూట్ (106బ్యాటింగ్)

శుభాకాంక్షలు తెలుపుతున్న ఆకాశ్ దీప్ తల్లి

చేశాడు. సిరాజ్‌కి తోడు స్పిన్నర్లు కూడా చెలరేగడంతో ఇంగ్లండ్ జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 7 వికెట్ల నష్టానికి 302 పరుగులు చేసింది. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్(106) సెంచరీ సాధించి అజేయంగా నిలవడం తొలిరోజు ఆటలో విశేషాలు. రూట్‌కు ఇది కెరీర్‌లో ఇది 31వ టెస్టు సెంచరీ. టీమిండియా కొత్త పేసర్ ఆకాశ్ దీప్ ధాటికి ఇంగ్లండ్ ఓ దశలో 112 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో జట్టును రూట్-ఫోక్స్ ఆదుకున్నాడు. వికెట్ కీపర్ బెన్ ఫోక్స్‌తో కలిసి వికెట్ల పతనానికి అడ్డుకట్ట వేశాడు. బెన్ ఫోక్స్ 126 బంతుల్లో 47 పరుగులు చేశాడు. వీఇరద్దరూ కలిసి 6వ వికెట్‌కు 113పరుగులు జతచేసి ఇంగ్లండ్‌ను ఆదుకున్నారు. ఈ జోడీని సిరాజ్ విడదీశాడు. బెన్ ఫోక్స్‌ను అవుట్ చేసిన సిరాజ్... ఆ తర్వాత టామ్ హార్ట్‌లీను పెవిలియన్ చేర్చాడు. దాంతో ఇంగ్లండ్ 245 పరుగుల వద్ద ఏడో వికెట్ కోల్పోయింది. ఈ క్రమంలోనే సెంచరీ పూర్తి చేసుకున్న రూట్... ఓల్లీ రాబిన్సన్‌తో కలిసి మరో వికెట్ పడకుండా విలువైన భాగస్వామ్యం నెలకొల్పాడు. తొలిరోజు ఆట ముగిసే సమయానికి రూట్ 106 పరుగులు, రాబిన్సన్ 31 పరుగులు క్రీజులో ఉన్నారు. రూట్ మొత్తం 223 బంతులు ఎదుర్కొని 9 ఫోర్లు కొట్టాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు జాక్ క్రాలే 42, బెన్ డకెట్ 11 పరుగులు చేశారు. ఓల్లీ పోప్ (0) డకౌట్ కాగా, జానీ బెయిర్ స్టో 38 పరుగులతో ఓ మోస్తరుగా రాణించాడు. కెప్టెన్ బెన్ స్టోక్స్ (3) నిరాశపరిచాడు. టీమిండియా బౌలర్లలో ఆకాశ్ దీప్‌కు మూడు, సిరాజ్‌కు రెండు, జడేజా, అశ్విన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు...

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: క్రాలే (బి)ఆకాశ్ దీప్ 42, డకెట్ (సి)ధ్రువ్ జురెల్ (బి)ఆకాశ్ దీప్ 11, పోప్ (ఎల్‌బి)ఆకాశ్ దీప్ 0, రూట్ (బ్యాటింగ్) 106, బెయిర్‌స్టో (ఎల్‌బి)అశ్విన్ 38, బెన్ స్టోక్స్ (ఎల్‌బి)జడేజా 3, ఫోక్స్ (సి)జడేజా (బి)సిరాజ్ 47, హార్ట్‌లీ (బి)సిరాజ్ 13, రాబిన్సన్ (బ్యాటింగ్) 31, అదనం 11. (90ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 302పరుగులు. **వికెట్ల పతనం:** 1/47, 2/47, 3/57, 4/109, 5/112, 6/225, 7/245 **బౌలింగ్:** సిరాజ్ 13-3-60-2, ఆకాశ్ దీప్ 17-0-70-3, జడేజా 27-7-56-1, అశ్విన్ 22-1-83-1, కుల్దీప్ 10-3-21-0, జైస్వాల్ 1-0-6-0

అటు ఇడి దాడులు... ఇటు బిజెపికి డబ్బు మూటలు

న్యూస్ పోర్టళ్ల పరిశోధనలో వెల్లడి

న్యూఢిల్లీ : ఇడి వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరచడం ద్వారా వివిధ కంపెనీల నుండి పెద్ద మొత్తంలో బిజెపికి విరాళాలు అందిన విషయాన్ని న్యూస్‌పోర్టళ్ల పరిశోధనలో తేలింది. 2018-19 నుండి 2022-23 మధ్య ఇడి, ఐటి దాడులు ఎదుర్కొన్న 30 కంపెనీల నుంచి అధికార బిజెపికి బిజెపికి రూ.335కోట్ల మొత్తాల విరాళాల రూపంలో ముట్టాయని న్యూస్ లాండ్రీ, న్యూస్ మినిట్ వంటి న్యూస్ పోర్టళ్ళు వెల్లడించాయి.

వీటిలో, 23 కంపెనీలు 2014 నుండి కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులకు గురయ్యేవరకు బిజెపికి ఒక్క రూపాయి కూడా విరాళంగా ఇవ్వలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలు కంపెనీలపై దాడులు చేసిన నాలుగు నెలల వ్యవధిలోనే ఆ కంపెనీలు రూ.9.05 కోట్లకు పైగా మొత్తాన్ని బిజెపికి అందజేశాయి. గతంలో పార్టీకి విరాళమిచ్చిన ఆరు కంపెనీలు ఈ దాడులు మొదలైన తర్వాత మరింత అధిక మొత్తాలను అందచేశాయి. గతంలో బిజెపికి విరాళాలు ఇచ్చినా కూడా ఒక ఏడాది పాటు ఇవ్వని ఆరు కంపెనీలపై దాడులు జరిగాయి. విరాళాలు ఇచ్చిన 30 కంపెనీల్లో మూడు కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన అనుమతులు ఇచ్చిందనే ఫిర్యాదులు కూడా వున్నాయి.

ఐదేళ్ళపాటు కంపెనీల ఆర్థిక లావాదేవీల స్టేట్‌మెంట్‌లను, ఎన్నికల కమిషన్ పత్రాలను పరిశీలించిన తర్వాత కేంద్ర దర్యాప్తు సంస్థల బెదిరింపులతో వసూలు చేసిన విరాళాల వివరాలతో న్యూస్ మినిట్, న్యూస్‌లాండ్రీల బృందం ఒక నివేదికను రూపొందించింది. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణా, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని కంపెనీలు బిజెపికి విరాళమిచ్చాయి. కోటి రూపాయిలకు పైగా విరాళమిచ్చిన కంపెనీల సమాచారాన్ని మీడియా బృందం చెక్ చేసింది. దాడుల సందర్భంగా కొన్ని సంస్థలు విరాళమిస్తే, ఇతర కంపెనీలపై దాడులు చేస్తుండగానే విరాళం అందచేసిన కంపెనీలు ఇంకొన్ని వున్నాయి. విరాళాలు అందిన తర్వాత కొన్ని కంపెనీలపై చర్యలు విరమించుకోవడం కూడా జరిగింది. మరికొన్ని కంపెనీలపై ఇంకా దాడులు కొనసాగుతునే వున్నాయి. 2022-23లో ఎన్నికల బాండ్ల ద్వారా బిజెపి రూ.1300కోట్లు వసూలు చేసింది. 2018-2022 మధ్యలో బిజెపి అందుకున్న మొత్తం విరాళాల్లో 57శాతం ఎన్నికల బాండ్ల ద్వారానే వచ్చాయి. గత పదేళ్ళలో ఎన్నికల ట్రస్టుల ద్వారా కూడా పెద్ద మొత్తాలనే సేకరించింది. వివిధ ట్రస్టుల ద్వారా రూ.1893 కోట్లు బిజెపి వసూలు చేసింది. కొద్ది రోజుల క్రితమే రాజ్యాంగ విరుద్ధమంటూ ఎన్నికల బాండ్లను సుప్రీం కోర్టు రద్దు చేసింది.

బిజెపి బ్లాక్‌మెయిలింగ్: ఏచూరి

న్యూస్ పోర్టళ్ళ నివేదిక నేపథ్యంలో సిపిఎం నేత సీతారాం ఏచూరి దీనిపై స్పందిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోయడానికి ఇడి, సిబిలను ఉపయోగించడమే కాకుండా బ్లాక్‌మెయిలింగ్ కళలో కూడా మోడీ ప్రభుత్వం సిద్ధహస్తురాలని తాజా వివరాలతో రుజువైందని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

వసూలీ భాయిలా ప్రధాని మోడీ: రాహుల్ గాంధీ

ప్రధాని నరేంద్ర మోడీ వసూలీ భాయిలా వ్యవహరిస్తున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగ పరచి డొనేషన్ల బిజినెస్‌ను పెంచుకుంటు న్నారు. ఇదీ మోడీగారి 'బెల్ అండ్ బిజినెస్ స్కీమ్'

ఆటపాటలతో అలరించిన షారుక్ ఖాన్

అట్టహాసంగా డబ్ల్యుపిఎల్ ప్రారంభం

బెంగళూరు: టాటా ఉమెన్స్ ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) 2024 బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమైంది. టోర్నీ ప్రారంభానికి ముందు ప్రారంభోత్సవ వేడుకలు జరిగాయి. బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్ ప్రత్యేకంగా ఐదు టీమ్‌ల కెప్టెన్లను పరిచయం చేసుకుని, తనదైన శైలిలో ఆటపాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. 'దిల్‌వాలే దుల్హనియా లేజాయెంగే' సినిమాలోని పాటలకు షారూక్ ఐదుజట్ల కెప్టెన్లతో కలిసి స్టెప్పులేశారు. తొలుత ప్రేక్షకులను ఉత్సాహపరుస్తూ సందేశాన్నిచ్చారు. షారుఖ్ ఖాన్‌తోపాటు యువ హీరోలు టైగర్ ష్రాఫ్, వరుణ్ ధావన్, షాహిద్ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రాలతో కలిసి సందడి చేశారు. యువ హీరోల డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ ఆడియన్స్‌ను ఆకట్టుకుంది. కార్తిక్ ఆర్యన్ అద్భుత ప్రదర్శనతో ప్రారంభోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. టాస్ గెలిచిన ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ బౌలింగ్ ఎంచుకోగా.. మెగ్ లానింగ్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తొలిగా బ్యాటింగ్‌కు దిగింది.

మధ్యప్రదేశ్ 234/9

రంజీట్రోఫీ క్వార్టర్‌ఫైనల్స్

ఇండోర్: రంజీట్రోఫీ క్వార్టర్‌ఫైనల్లో ఆంధ్ర బౌలర్లు శశికాంత్, నితీశ్ కుమార్ చెలరేగారు. దీంతో టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన మధ్యప్రదేశ్ 9వికెట్ల నష్టపోయి 234పరుగులు చేసింది. మధ్యప్రదేశ్ ఓపెనర్లు యశ్ దూబే(64), హిమాన్షు(49) తొలి వికెట్‌కు 123 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరిద్దరు ఔటయ్యాక ఆంధ్ర బౌలర్లు చెలరేగారు. దీంతో మధ్యప్రదేశ్ జట్టు ఓ దశలో 159పరుగులకే 7వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో సరళ్ జైన్(41నాటౌట్), కార్తికేయ(29) ఆదుకున్నారు. చివరి సెషన్‌లో మరో రెండు వికెట్లను ఆంధ్ర బౌలర్లు నేలకూల్చడంతో మధ్యప్రదేశ్ భారీస్కోర్ చేయకుండా అడ్డుకున్నారు. శశికాంత్‌కు నాలుగు, నితీశ్‌కు మూడు వికెట్లు దక్కాయి. ఇతర క్వార్టర్‌ఫైనల్లో కర్ణాటకపై విదర్భ జట్టు 3వికెట్ల నష్టానికి 261పరుగులు చేయగా.. తమిళనాడుతో జరుగుతు మ్యాచ్‌లో సౌరాష్ట్ర జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 183పరుగులకే ఆలౌటైంది. మరో క్వార్టర్‌ఫైనల్లో బరోడాపై ముంబయి జట్టు 5వికెట్ల నష్టానికి 248పరుగులు చేసింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68